




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 27, ఆగస్టు, 2025


# గణపతి బప్పా మోరియా




- కొలువుదీరనున్న గణనాథుడు
- మండపాలు సిద్ధం చేసిన నిర్వాహకులు
- తొమ్మిది రోజులు పూజలందుకోనున్న గణనాథుడు
- నేడు వినాయక చవితి సందర్భంగా సూర్య ప్రత్యేక కథనం

వివరాలు 2 లో..

వినాయక చవితికి పకడ్బందీ ఏర్పాట్లు- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



చంద్రగొండ సూర్య(మేజర్‌న్యూస్)- పార్వతీ పారమేశ్వరుల ప్రాణ పుత్రుడు.. గణనాథుడు నేడు కొలువుదీరనున్నాడు. ఉండ్రలయ్యాకు దండాలు పెడుతూ నిత్య పూజలు అందించేందుకు భక్తులు సమాయత్తమయ్యారు. విఘ్నాలు తొలగించు వినాయక.. అంటూ మండపాల్లో వెలసిన దేవదేవుడికి విన్నవించే రోజు ప్రారంభం కానున్నది. ఏ కార్యం తలపెట్టినా ఆది పూజలు అందేది వి నాయకుడికే. ఏ వ్రతం చేపట్టినా గణపతి స్తో త్రంతోనే పూజలు ప్రారంభించడం అనవాయితీ. మండపాల్లో కొలువుదీరనున్న వినాయకుడు 21 పత్రులతో పూజలు అందుకోనున్నాడు.



- ఉపాధి అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి
- మహిళలు నైపుణ్యంతో లాభసాటి వ్యాపారాలను ప్రారంభించాలి
- వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణలు అందిస్తున్న మహిళా ప్రాంగణం సేవలు అభినందనీయం
- టేకులపల్లిలోని మహిళ ప్రాంగణం ను సందర్శించి, టైలరింగ్, కంప్యూటర్, మల్టీఫర్పస్ హెల్త్ వర్కర్స్ , డ్రోన్ పైలెట్ శిక్షణ ప్రకియ విధానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి



ఖమ్మం, సూర్య(మేజర్ న్యూస్) : మహిళలు లాభసాటి వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా బలోపేతం కావాలని, మరొకరికి ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖమ్మం నగరం టేకులపల్లి లోని దుర్గాబాయి మహిళా, శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంను జిల్లా కలెక్టర్  అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. మహిళా ప్రాంగణం పరిసరాలను కలియ తిరిగిన కలెక్టర్, ప్రాంగణానికి కావలసిన మౌళిక సదుపాయాల గురించి మహిళా ప్రాంగణం మేనేజర్ ను అడిగి తెలుసుకున్నారు.

2లో

- పేదల రక్తం తాగుతున్న వడ్డీ వ్యాపారులు
- కర్కశంగా అప్పు వసూళ్లు
- అనుమతులు లేకుండానే బహిరంగంగా వ్యాపారం

# రాజ్యమేలుతున్న అక్రమ వడ్డీ వ్యాపారం..?



అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వారావుపేట పట్టణం ఏజెన్సీ ఏరియా అందులో ఆంధ్రా సరిహద్దు ప్రాంతం. వలస కూలీలు, రైతు కూలీలు, వ్యవసాయ ఆధారిత కుటుంబాలు, భవన నిర్మాణ కార్మిక కుటుంబాలు అధికంగా ఉన్నాయి. సమయానికి డబ్బులు  సర్దుబాటు కాక సతమతమవుతున్న తరుణంలో ప్రత్యామ్నాయంగా గుర్తొచ్చే అంశం, వడ్డీకి డబ్బులు తీసుకుని ముందు గండం నుండి గట్టెక్కటం.

2లో



# ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం

3లో

# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం




7లో

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి

# వినాయక నవరాత్రి ఉత్సావాలకు పటిష్టమైన బందోబస్త్..




7లో

- చోరీ కేసుల ఛేదనలో పురోగతి..
- త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం మత్తులో వాహనాలు నడుపుతే కేసులు నమోదు
- పోలీస్ అధికారుల సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్..

# గణపతి బప్పా మోరియా....

మొదటి పేజీ తరువాయి

### ఎన్నో గుణాల పత్రి..

చవితి సందర్భంగా భక్తులు వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు.ఆ దేవదేవుడి పూజల్లో ప్రధానమైనది పత్రి. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిత్యం 21 రకల పత్రులతో పూజించి, మొక్కులు చెల్లించుకుంటారు.అనాదిగా వస్తున్న ఈ ఆచారంలో ఎన్నో ఆరోగ్య విషయాలు దాగున్నాయి..

### వినాయక జననం..

కైలాసంలో పార్వతీ దేవి శివుని రాక గురించి విని, చాలా సంతోషించి, తల స్నానం చేయటానికై నలుగు పెట్టుకుంటూ, ఆ నలుగుతో ఒక బాలుని రూపాన్ని తయారు చేసి, ఆ బొమ్మకు ప్రాణం పోసి ద్వారం వద్ద కాపలాగా ఉంచి, ఎవరినీ రానివ్వ వద్దని చెప్పింది.ఆ బాలుడు సాక్షాత్తూ పరమేశ్వరునే ఎదుర్కొని తల్లి ఆనతి నెర వేర్చాడు.ఆ ధిక్కారానికి కోపం వచ్చిన పరమశివుడు అతని శిరచ్ఛేదంగావించి లోపలికి వెళ్లాడు.అప్పటికే పార్వతీ దేవి స్నానం ముగించి చక్కగా అలంకరించుకుని, పతిదేవుని రాకకై ఎదురు చూస్తోంది. శివునికి ఎదురెళ్లి ప్రియ సంభాషణలు చేస్తుండగా ద్వారం దగ్గర ఉన్న బాలుని విషయం వచ్చింది. శివుడు చేసిన పని విని ఎంతో దుఃఖించగా, శివుడు కూడా చింతించి, గజాసురుని శిరస్సును అతికించి ఆ బాలుని బ్రతికించాడు. అందువల్ల 'గజాననుడు'గా పేరు పొందాడు.అతని వాహనం అనిర్వుడనే ఎలుక. గజాననుడు తల్లిదండ్రులను భక్తి శ్రద్ధలతో కొలిచేవాడు. కొన్నాళ్లకు పార్వతీ పరమేశ్వరులకు కుమార స్వామి పుట్టాడు. అతని వాహనం నెమలి. అతను మహా బలశాలి.

### విఘ్నే శాధిపత్యం..

ఒక రోజు దేవతలు, మునులు పరమేశ్వరుని దగ్గరకు వెళ్లి 'మాకు ఏ పనిచేసినా విఘ్నం రాకుండా కొలుచుకోవడానికి వీలుగా ఒక దేవుడిని కనికరించమని' కోరారు. ఆ పదవికి గజాననుడు, కుమార స్వామి ఇద్దరూ పోటీ పడ్డారు. ఆ సమస్య పరిష్కరించడానికి శివుడు, 'మీలో ఎవరైతే ముల్లోకాలలోని అన్ని పుణ్య నదులలో స్నానం చేసి ముందు వస్తారో, వాళ్లే ఈ పదవికి అర్హులు' అన్నాడు. దానికి అంగీకరించిన కుమార స్వామి వెంటనే తన నెమలి వాహనమెక్కి వెళ్లి పోయాడు. గజాననుడు మాత్రం చిన్న బోయిన ముఖంతో 'తండ్రీ! నా బలాబలాలు తెలిసీ మీరిలాంటి షరతు విధించటం సబబేనా? నేను మీ పాద సేవకుడిని కదా! నా మీద దయ తలచి ఏదైనా తరుణోపాయం చెప్పమని కోరాడు. అంతట శివుడు దయతో ఈ మంత్రం చెప్పాడు."సకృన్ నారాయణే త్యుక్త్వా పుమాన్ కల్పశత త్రయం! గంగాది సర్వతీర్థేషు స్నాతో భవతి పుత్రక!' కుమారా! ఇది నారాయణ మంత్రం! ఇది ఒకసారి జపిస్తే మూడు వందల కల్పాలు పుణ్య నదులలో స్నానం చేసినట్లవుతుంది. షరతు విధించిందీ తండ్రే, తరుణోపాయం చూపిందీ తండ్రే కాబట్టి, ఇంక తాను గెలవగలనో లేదో, కుమార స్వామి తిరుగుతూ ఉంటే నేను ఇక్కడే ఉండి ఎలా గెలుస్తాను? అని సందేహించకుండా, ఆ మంత్రం మీద భక్తి శ్రద్ధలతో జపించుచూ, మూడు మార్లు తల్లిదండ్రులకు ప్రదక్షిణ చేసి కైలాసంలోనే ఉండి పోయాడు. అక్కడ కుమార స్వామికి, మూడు కోట్ల యాభై నదులలో, ఏ నదికెళ్లినా అప్పటికే గజాననుడు ఆ నదిలో స్నానం చేసి తనకెదురు వస్తున్నట్లు కనిపించే వాడు. అన్ని నదులూ తిరిగి, కైలాసానికి వచ్చేసరికి అన్నగారు, తండ్రి పక్కనే ఉన్నాడు. తన అహంకారానికి చింతించి, 'తండ్రీ! అన్ మహిమ తెలియక ఏదో అన్నాను. నన్ను క్షమించి అన్నకు ఆధిపత్యం ఇవ్వండి' అన్నాడు.ఆ విధంగా భాద్రపద శుద్ధ చవితి రోజు గజాననుడు, విఘ్నేశ్వరుడైనాడు. ఆ రోజు అన్ని దేశాల లోని భక్తులందరూ విఘ్నేశ్వరునికి అనేక రకాలైన పిండి వంటలు, కుడుములు, టెంకాయలు, పాలు, తేనె, అరటి పళ్లు, పానకం, వడ పప్పు సమర్పిస్తారు. విఘ్నేశ్వరుడు, తృప్తి పడి తిన్నంత తిని, తన వాహనానికి పెట్టి, తీసుకెళ్ల గలిగినంత తీసుకుని భుక్తాయాసంతో చీకటి పడే వేళకు కైలాసం చేరుకున్నాడు. ఎప్పటిలాగా తల్లి దండ్రులకు వంగి నమస్కారం చేయబోతే తన వల్ల కాలేదు. చేతులసలు నేల కానితేనా? పొట్ట వంగితేనా? అలా విఘ్నేశ్వరుడు అవస్థ పడుతుంటే, శివుని శిరస్సుపై ఉన్న చంద్రుడు పక పకా నవ్వాడు. చంద్రుని చూపు సోకి వినాయకుని పొట్ట పగిలి కుడుములన్నీదొర్లు కుంటూ బయటకు వస్తాయి. పార్వతీ దేవి దుఃఖించుచూ, చంద్రుని ఇలా శపించింది. 'ఓరి పాపాత్ముడా! నీ చూపు తగిలి నా కొడుకు మరణించాడు. అందుకని నిన్ను చూసిన వాళ్లు, పాపాత్ములై నీలాపనిందలు పొందుతారు.'

### వినాయక చవితికి పకడ్బందీ ఏర్పాట్లు- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



వినాయక చవితి సందర్భంగా జిల్లాలో అన్ని గ్రామాల్లో ప్రజలు జాగ్రత్త వహించాలి. ఎటువంటి వివాదాలకు వెళ్లకుండా వినాయక చవితిని ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని. వివాదాలు సృష్టించిన వారిపై చర్యలు తప్పవు అదేవిధంగా వినాయకుడిని పెట్టే ఉత్సవ సభ్యులు మండల పోలీస్ స్టేషన్లో వాళ్ల పేర్లు నమోదు చేయించుకోవాలి. నిమజ్జనం రోజు ఎట్టి పరిస్థితుల్లో డీజే లకు అనుమతి లేదు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి







మొదటి పేజీ తరువాయి

వంవిాళలకు అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణ టైలరింగ్, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ శిక్షణ, ఏఎన్ఎం నర్సింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, టైపింగ్, ట్యాలీ, అకౌంటింగ్, కంప్యూటర్, డీసీఏ, డీటీపీ, డ్రైవింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్, తదితర కోర్సులు, టీచింగ్ రూమ్స్, వసతి గృహం, డైనింగ్ హాల్‌లను పరిశీలించారు. గ్రామీణ ప్రాంత మహిళలకు వ్యవసాయ రంగంలో వినూత్న పద్ధతుల ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు, స్వయం ఉపాధికి అందిస్తున్న డ్రోన్ శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. డ్రోన్ పైలెట్ శిక్షణ వివరాలను మహిళలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే నేపథ్యంలో మన తెలంగాణ రాష్ట్రం ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదిగి దేశాభివృద్ధికి మనం తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ 2047 పాలసీతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల వర్క్ ఫోర్స్ పెరగడం చాలా కీలకమని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో మహిళలను భాగస్వామ్యం చేయడం వల్ల ప్రగతి చాలా రెట్లు పెరుగుతుందని అన్నారు. వ్యాపారవేత్తలుగా మహిళలు ఎదిగితే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా శిక్షణ తీసుకుంటున్న మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నర్సింగ్, కంప్యూటర్ విద్య, టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలతో పలు అంశాలు చర్చించానని, ఇక్కడ డ్రోన్ వాడకంపై కూడా శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు. వ్యవసాయ రంగం ఖమ్మం జిల్లా ఆర్థిక వ్యవస్థకు కీలకమని, 6 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, సంవత్సరానికి సరాసరి 10 లక్షల ఎకరాలు సాగు అవుతాయని అన్నారు. ప్రస్తుతం రైతులకు కూలీలు దొరకడం లేదని, వ్యవసాయ రంగం యాంత్రికరణ వైపు వెళుతూందని, డ్రోన్ వినియోగిస్తే ఒక ఎకరం భూమిలో పురుగు మందు పిచికారీ 15 నిమిషాల్లో చల్లవచ్చని అన్నారు. ప్రస్తుతం డ్రోన్ ద్వారా మందులు పిచ్చికారీ చేయడానికి ఎకరానికి 500 రూపాయల వసూలు చేస్తే మన జిల్లాలో సంవత్సరానికి 150 కోట్ల వరకు గరిష్టంగా వ్యాపార అవకాశాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. డ్రోన్ వాడకం వల్ల ఒక రోజు దాదాపు 15 వేల వరకు సంపాదించవచ్చని, నెలలో 20 రోజులు పని చేస్తే కలెక్టర్ కంటే 3 రెట్లు ఎక్కువ సంపాదించవచ్చని అన్నారు. నానో యూరియా వాడకం డ్రోన్ ద్వారా సాధ్యం అవుతుందని, రాబోయే రోజుల్లో డ్రోన్ వినియోగం పెరుగుతుందని అన్నారు. టీవీ, సెల్ ఫోన్ లాగా డ్రోన్ కూడా రాబోయే రోజుల్లో సర్వ సాధారణం అవుతుందని అన్నారు. డ్రోన్ శిక్షణ తర్వాత అభ్యర్థులు తాము ఉపాధి పొందుతూ భవిష్యత్తులో మరొకరికి ఉపాధి అందించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో లాభార్జనే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని, కస్టమర్లలో నమ్మకం కలిగించాలని, వ్యాపారం చేసే సమయంలో మనకు దానిపై సంపూర్ణ అవగాహన ఉండాలని, ఆ దిశగా మన నైపుణ్యతను పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, సిబ్బంది సరస్వతి, స్పందన, మల్లిక, విజయ్ కుమార్, సుధీర్, సుకన్య, మౌనిక, లాలయ్య, జయ, శారద, అనిత, దుర్గారావు, శాంతమ్మ, కళ్యాణి తదితరులు ఉన్నారు.

# రాజ్యమేలుతున్న అక్రమ వడ్డీ వ్యాపారం...?

మొదటి పేజీ తరువాయి

అసలు యధాతథంగా ఉంటుందని, అప్పు మాత్రం తీరే పరిస్థితి కనపడటంలేదని పేద ప్రజలు బహిరంగంగానే చర్చించుకునే అంశం. నెలల తరబడే కదుతూనే ఉన్నారు... అంటే వడ్డీ భారం ఏ రకంగా మోపుతున్నారో...?వడ్డీ వ్యాపార సిండికేట్ యాజమాన్యానికి నిర్ణయాను సారం జరుగుతుందనేది బహిరంగ చర్చ. మధ్య తరగతి, పేదవారికి తక్షణంగా డబ్బు అవసరమైన సమయంలో అధిక వడ్డీతో అప్పులు పెట్టుతున్నారు. రుణాలను సకాలంలో తిరిగి చెల్లించలేకపోతే ఆస్తులు, ఆభరణాలు, ఇంకా మానసిక ఒత్తిడి ఎదురవుతోంది.

### చిట్టీలు, వారాంతపు,దినసరి వడ్డీలు

వడ్డీ వ్యాపారం రకరకాలగా కొత్త కొత్త పుంతలు తొక్కుతోంది. చిట్టీలు, వారాంతపు వడ్డీలు దినసరి వడ్డీలు ఇలా విభజించి అవసరాన్ని అదునుగా తీసుకొని వడ్డీ వ్యాపారులు వడ్డీని డిమాండ్ చేస్తున్నారు. ఒక్కొక్క చోట అయితే రూ 100కు రూ 10 ఆ పైన కూడా వడ్డీ వేసి వసూలు చేస్తున్నారు. అంతేకాక మానసిక ఇబ్బందులకు గురిచేస్తూ, వ్యాపారి పరిస్థితి అదుపు దాటేటప్పటికీ రుణాన్ని ఎలాగైనా తిరిగి వసూలు చేయడానికి రకరకాల అస్త్రాలు వినియోగిస్తూ, పెద్దమనుషుల నెపంతో పిలిపించి సమయం ఇవ్వడం లేదా వ్యక్తిగతంగా ఇబ్బందులు పెట్టడం వసూలుకు పాల్పడుతున్నారు. ఇంత జరిగినా రుణ గ్రహీత డబ్బు కట్టిన తర్వాత మరోమారు అవసరమైతే ఎక్కడ కూడా అప్పు పుట్టకుండా చేస్తామనే ఎమోషనల్ బ్లాక్మెలతో గుట్టుచప్పుడు కాకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకుంటూ పోతున్నారు. అదే ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో డబ్బులు అవసరమైతే ఇక వడ్డీ విధించే వ్యాపారి ఇష్టానుసారంగా వ్యవహరించటం ఎక్కువ మొత్తంలో వడ్డీని గుంజటం, వీరి నైజం. ఇదంతా ప్రజా శ్రేణిలో బహిరంగంగానే చర్చించుకునే అంశమే.

### ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కావడంతో మరింత దూకుడు...?

ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కావడంతో అశ్వరావుపేటలో ఆంధ్రా నుండి వారంతపు చీటీలు ఇస్తూ తెలంగాణలో కొందరు వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. వీరు వడ్డీ నిర్ణయించి ఆ మొత్తాన్ని వారం వారం తిరిగి వసూలు చేసుకుని గుట్టు చప్పుడు కాకుండా వెళ్ళిపోతూ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తూనే ఉన్నారు. ఆంధ్ర వ్యాపారుల పెట్టుబడులు ఎక్కువ మొత్తంలో తెలంగాణ అశ్వరావుపేట చుట్టుపక్కల ఏజెన్సీ ప్రాంతాలలో విస్తరించి ఉండటం కోసమెరుపు. ప్రజల అవసరాన్ని నిత్యం వీరు వడ్డీకి డబ్బులు అందించి వసూలు చేసుకుంటూ జరిగే ప్రక్రియ ఒక్క అశ్వరావుపేట లోనే కనిపిస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# మొద్దుల గూడెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)**– వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎన్టీఆర్ విగ్రహం వద్ద మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్టి విగ్రహాలనే ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక నాయకులు గ్రామ ప్రజలకు తెలిపారు. ఎటువంటి అవాంతరాలకు తావు లేకుండా గణేష్ నవరాత్రులను ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు దొడ్డా భాస్కరరావు, కర్లపూడి బాలు, శివ నాగరాజు, బొంతు రాజశేఖర్, దొడ్డా నరేష్,మోరంపూడి వెంకటేశ్వరరావు, బాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం 27, ఆగస్టు, 2025

## వినాయక చవితి పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

### నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ



**ఇల్లందుటౌన్, సూర్య(మేజర్‌న్యూస్) –** ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరికీ వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకుందామని, పర్యావరణ పరిరక్షణకు అందరం చర్యలు తీసుకుందామని వారు పిలుపునిచ్చారు. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. వినాయకుని ఆశీస్సులతో సకలవిఘ్నాలు తొలగిపోవాలని అందరికీ శుభం కలగాలని మనసారా కోరుకుంటున్నాననీ గ్రామాలలో యువత కూడా నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కాకుండా కలిసిమెలిసి సోదరభావంతో నిర్వహించుకోవాలని ఆమె తెలియజేశారు.

## ఇల్లందులో ఆనాటి వినాయక చవితి వేడుకలు బహుపరాక్





**ఇల్లందుఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్) –** ఇల్లందు పట్టణంలో భక్తులను విశేషంగా ఆకర్షించిన ఆనాటి వినాయక చవితి వేడుకలను గురించి వింటే మళ్లీ ఆ రోజులు ఎప్పుడు వస్తాయా అని అనిపిస్తుంది. 'అష్టవినాయక గుహ' కనుల ముందు కదులుతున్న ఉత్సవ శోభ శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించటంలో ఇల్లందుకు ప్రత్యేక స్థానం వుందని, మూడు దశాబ్దాల క్రితమే ఇక్కడ ఎంతో వైభవోపేతంగా శ్రీ వినాయక ఉత్సవాలను నిర్వహించారని, నాటి ఉత్సవాల శోభను ప్రజలు ఎప్పటికీ మరువలేరని ప్రముఖులుఅంటున్నారు. దాదాపు మూడు దశాబ్దాల క్రితం ఇల్లందులో జెకె కాలనీ లో ఆనాటి యువజన నాయకులు మడత వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో, అదేవిధంగా నెహ్రూచౌక్ సమీపంలో గల కూరగాయల మార్కెట్ వద్ద రాజస్థాన్ సేవా మండలి సభ్యులు, వ్యాపారులు ప్రతి సంవత్సరం అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు (గణపతి నవరాత్రులు) భక్తుల హృదయాలను పులకింపచేసాయి. అప్పట్లో జెకె కాలనీ, ఆమ్ బజార్ లలో భక్త మండలిచే పోటా పోటీగా అద్భుతమైన సెట్టింగ్స్ రూపొందించిన 'అష్టవినాయక గుహ' భక్తులను విశేషంగా ఆకర్షించింది. గణపతి నవరాత్రుల్లో భాగంగా ప్రతి రోజు శ్రీ విఘ్నేశ్వరునికి విశేషంగా పూజలు నిర్వహించేవారు. ఈ ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించేవారు. వినాయక చవితి పర్వదినమునకు నెలరోజుల ముందు నుంచే ఇతర రాష్ట్రాలకు చెందిన కళాకారులు ఇల్లందుకు వచ్చి ఎంతో కష్టపడి పనిచేసి నైపుణ్యంతో వివిధ పౌరాణిక, ఆధ్యాత్మిక ఘట్టాలకు సంబంధించిన ఎన్నో సుందరమైన సెట్టింగ్స్ను రూపొందించేవారు. దేవ దానవ సంగ్రామం, దేవతలకు శ్రీ మహావిష్ణువు అమృతాన్ని పంచిపెట్టడం, శ్రీకృష్ణుని బాల్యక్రీడలు, శ్రీకృష్ణుడు గోవర్ధనగిరినెత్తడం వంటి ఎన్నో సుందరమైన సెట్టింగ్స్ భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తాయి. ఈ ఉత్సవాలలో భాగంగా అష్టవినాయక గుహలో కొలువైన బాలాజీ గణపతి విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శ్రీ విఘ్నేశ్వరుడ్ని దర్శించుకోవడానికి, కళ్ళను కట్టిపడేసే సుందరమైన సెట్టింగ్స్ న్ తిలకించడానికి రాష్ట్రం నుండి వివిధ ప్రాంతాలనుండి భక్తులు ప్రత్యేక వాహనాలలో ఇక్కడికి వచ్చేవారు.



ప్రతిరోజు వేలాదిమంది భక్తులు ఈ ఉత్సవాలను తిలకించేవారు. ఇక్కడ ఏర్పాటు చేసిన సెట్టింగ్స్ ను చూడటానికి జిల్లాలోని భక్తులు, అధికారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు వచ్చేవారు. శ్రీ గణేశ్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎంతో భక్తిశ్రద్ధలతో సమర్థవంతంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లను ఏర్పాటు చేసేవారు. ఈ గణపతి నవరాత్రుల్లో భక్తులకు ప్రతిరోజు ప్రసాద వితరణ చేసేవారు. పట్టణానికి శోభనిచ్చిన అప్పటి వినాయక ఉత్సవాల వైభవాన్ని ప్రజలు ఎప్పటికీ మరువలేరు. అప్పట్లో ఆమ్ బజార్ శ్రీ గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా నందులాల్ గోయల్, జెకె కాలనీ శ్రీ మహాగణపతి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా మడత వెంకట్ గౌడ్ ఉండేవారు. ఈ ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో సమర్థవంతంగా నిర్వహించిన శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అభినందనీయులు. చరిత్ర పునరావృతమవుతుందని, ఆనాటి వినాయక ఉత్సవాల వైభవాన్ని ప్రజలు తిరిగి తిలకించే రోజులు రావాలని మనసారా ఆకాంక్షిద్దాం.

## ప్రముఖ కవి సురేష్ బాబు తోటమళ్లకు "తెలుగు తేజం " పురస్కారం





**భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాచల పట్టణానికి చెందిన ప్రముఖ కవి,కవిరత్న సురేష్ బాబు తోటమళ్లకు తెలుగు తేజం పురస్కారం లభించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నసురేష్ బాబు సాహిత్యంలో చేస్తున్న విశేష కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రకటించినట్లు ఈ మేరకు ఆహ్వానాన్ని పంపించారు. ఆగస్టు 31 న ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడులో జరిగే సాహితీ సదస్సులో అవార్డ్ అందించనున్నట్లు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సీఈఓ డా.కత్తిమండ ప్రతాప్,జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణంలు పేర్కొన్నారు. ఇప్పటికే పలు అవార్డులు అందుకున్న సురేష్ బాబుని పలువురు అభినందించారు.

## ఆదివాసి గొత్తి కోయ మహిళలపై సామూహిక అత్యాచారం హేయమైన చర్య

### అత్యాచారానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### బాధితురాలని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

### టి.ఏ.జి.ఎస్ భద్రాచలం మండల కార్యదర్శి కుజ శ్రీనివాస్




**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** గుత్తి కోయ ఆదివాసి మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం మండల కార్యదర్శి కుంజ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అత్యాచారం కు గురి అయిన బాధితురాలిని అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆదివాసి గిరిజన సంఘం సమావేశం స్థానిక పాల కేంద్రం వద్ద జరిగింది. ఈ సందర్భంగా కుంజా శ్రీనివాస్ మాట్లాడుతూ, అమాయకురాలైన గుత్తి కోయ ఆదివాసి గిరిజన మహిళపై జరిగిన అత్యాచార సంఘటనను తీవ్రంగా ఖండించారు. ఇది సమాజం తలదించుకునే చర్యని, హేయమైన చర్య అని అన్నారు. కావలసిన వైద్యం అందించాలని ఆయన కోరారు. దుండగులను విడిచిపెట్టకుండా శిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవ్వ సారిక, కుంజా విజయ, కూర ముత్తమ్మ, తెల్లం కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) –** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల పై సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాథలవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్‌అండ్‌బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ కొత్తగూడెం వెంకటేశ్వర్లు, డిఈ నాగేశ్వరావు, ఎన్ పి డిసి ఎల్ ఎస్. ఇ, మహేందర్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్టీవో వి వెంకటరమణ, కొత్తగూడెం నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా, డిఏపిలపై రైతులకు అవగాహన

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** టేకులపల్లిలో నానో యూరియా, డిఏపిలపై జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు , ఆత్మాడిపిడి బి.సరిత, నానోయూరియా,నానో డిఏపి పై రైతులకు అవగాహన కల్పించినట్లు బుధవారం తెలిపారు. నానో యూరియా ఎకరానికి 500ఎంఎల్ ,వాడడం ద్వారా, ఒక బస్తా యూరియా వాడకం తగ్గించుకోవచ్చని ,రైతులకు సూచించారు. రైతులు డ్రోన్స్ ద్వారా యూరియా పిచికారి చేయాలని, సులభమైన పద్ధతులు అలవాటు చేసుకోవాలని తెలిపారు. ప్రైవేట్ షాప్ లో యూరియా వ్యవసాయ అధికారి సమక్షంలో రూ 266.50 అమ్మడం జరిగిందన్నారు.




ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏ డి ఏ.జి.లాల్ చాంద్ , మండల వ్యవసాయ అధికారి. అన్నపూర్ణ,ఎఇఒ. శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలందరూ సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే 'ఉల్లాస్' లక్ష్యం...



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మహిళలందరూ సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్ లక్ష్యమని మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా విద్యా శాఖ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉల్లాస్ నవభారత్ సాక్షరత శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి సందర్శించి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న మహిళలందరూ సంపూర్ణ అక్షరాలు సాధించే విధంగా శిక్షనార్థులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మహిళలందరి జీవితాల్లో అభ్యాసాన్ని అందించడం, 15 ఏళ్ళు అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారికి ప్రాథమిక అక్షరాస్యత సంఖ్యా నైపుణ్యలను అందించడంపై దృష్టి పెడుతుందన్నారు. 2027 సంవత్సరం నాటికి వంద శాతం అక్షరాస్యత లక్ష్యంగా ఉల్లాస్ పనిచేస్తుందని, మండల వ్యాప్తంగా 10 పంచాయతీలలో పది మంది ఉపాధ్యాయులు,10 మంది స్వచ్ఛంద సేవకులు పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగోత్ వెంకటేశ్వరరావు, మహిళా సమైక్య సమితి ఏపిఎం ఎం నాగేశ్వరావు, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ శిరీష, నాగమణి, సిసిఓ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య( మేజర్ న్యూస్) - వివిధ సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వైద్యులను ఆదేశించారు. మంగళవారం పాల్వంచ మండలం శేఖరం బంజర గ్రామంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను పర్యవేక్షించి, రోగుల రికార్డులు, రిజిస్టర్లు, ఔషధ నిల్వలు, వ్యాక్సిన్ భద్రత, ల్యాబ్ సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు.ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి, సమయానికి మంచి వైద్యం అందించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి, విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా క్రమశిక్షణతో వ్యవహరించాలన్నారు, గర్భిణీలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత, మందుల పంపిణీ, హాజరు రికార్డులపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. వ్యాక్సిన్ నిల్వ ఫ్రీజర్‌ను స్వయంగా పరిశీలించి కోల్డ్‌చెయిన్ పని విధానాన్ని తనిఖీ చేశారు, టీకా భద్రత విషయంలో ఎలాంటి లోపాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా భవనంలోని పైకప్పు స్లాబ్ లీకేజీ సమస్యను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు తక్షణ మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలను కల్పించాలన్నారు.జిల్లాలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు నమ్మకమైన వైద్యసేవల కేంద్రంగా మారాలని, వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ప్రభుత్వ వైద్యసేవలను మరింత విశ్వాసంతో వినియోగించుకోవాలని ఆయన కోరారు.అదేవిధంగా, జిల్లాలో ఆరోగ్య సేవల మెరుగుదలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడమే లక్ష్యమని అన్నారు.ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట డాక్టర్ కృష్ణకుమారి, పి హెచ్ ఓ శ్రీనివాస్, ఎల్ టి శృతి, స్టాఫ్ నర్స్ రాములమ్మ, ఫార్మాసిస్ట్ లలిత, మెడికల్ అసిస్టెంట్ సుధాకర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవకమిటీలు నిబంధనలు పాటించాలి

### మండపాలు ఏర్పాటులో మున్సిపాల్టీ నిబంధనలు పాటించాలి

### ప్రశాంత్ వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలి

### ప్రజలకు కమీషనర్ నాగరాజు పిలుపు




అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - గణేష్ నవరాత్రి ఉత్సవాలను మున్సిపాల్టీ నిబంధనలు పాటిస్తూ,ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అశ్వారావుపేట మున్సిపాల్టీ కమీషనర్ నాగరాజు పిలుపునిచ్చారు. గణేష్ నవరాత్రుల ఉత్సవ కమిటీ పేరు, ప్రాంతం,ఉత్సవం నిర్వహించు తేదీలు, ఉత్సవ కమిటీ అధ్యక్షుల పేరు, ఫోన్ నెంబర్ తెలుపుతూ నిబంధనలు అనుసరించి తాత్కాలిక అనుమతి పొందాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన ఎడల అనుమతి రద్దు చేయబడుతుందన్నారు. గణేష్ మండపాలలో ప్లాస్టిక్ పూర్తి నిషేధం ఉంటుందని, మట్టి విగ్రహాల ఏర్పాటును ప్రోత్సహించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సొంత స్థలాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే వారు ఆ స్థలానికి సంబంధించిన యజమాని అనుమతి తప్పనిసరిగా పొందాలని, విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్ సంస్థ నుండి అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, సౌండ్ సిస్టం,మైకుల ను ఏర్పాటు చేసుకోవడానికి పోలీస్ శాఖ వారి అనుమతులు ఉండాలన్నారు. డీజే సౌండ్ లకు అనుమతి లేదని, గణేష్ మండపాల వద్ద బూర మైకుల కు అనుమతి లేదని,కేవలం రెండు సౌండ్ బాక్స్ లకు మాత్రమే అనుమతించబడునన్నారు. అదేవిధంగా గణేష్ మండపాల ఏర్పాటు చేసే కార్యక్రమంలో రోడ్ల బ్లాక్ కావటం,ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, కమిటీ వారిదే పూర్తి బాధ్యత అన్నారు. గణేష్ మండపాల వద్ద ఏదైనా అనుకోని ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు జరగకుండా వాటర్ డ్రమ్ములు, ఇసుక బకెట్ లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద రాత్రి సమయంలో కచ్చితంగా ఒకరు లేదా ఇద్దరు వ్యక్తులు తప్పనిసరిగా కాపలా ఉండాలని,వారి ఫోన్ నెంబర్ లను కూడా తెలపాలని సూచించారు. సీసీ కెమెరాలు ఉన్నట్లయితే వాటిని కూడా ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ నిమజ్జనం తేదీ,నిమజ్జనం స్థలం కచ్చితంగా తెలపాలన్నారు.ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లకు, ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు విజయవంతంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు.

## మర్కోడులో క్షుద్ర పూజలు

### భయాందోళనలో గ్రామ వాసులు



ఆళ్లపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)- మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో క్షుద్ర పూజలు కలకలం సృష్టించాయి.ఓ ఇంటి ముందు కుంకుమ, కొబ్బరికాయలు, దారం ఉండలు, నిమ్మకాయలు ఉండటంతో ఎవరో క్షుద్ర పూజలు నిర్వహించారని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. క్షుద్ర పూజలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విఘ్నేశ్వరుడి దయతో విఘ్నాలు తొలగాలి

### హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండల ప్రజలకు వినాయక చవితి పర్వదినం సందర్భంగా హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ నిర్వాహకులు, ఆలయాల అభివృద్ధి ప్రదాత మారగాని శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలందరూ కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, సకల కార్యాలకు ప్రథమ పూజ చేసేది పూజించేది విఘ్నేశ్వరుని అని, ఆయన అనుగ్రహం వల్ల విఘ్నాలు తొలగి శుభం చేకూరాలని ఆకాంక్షించారు.

## ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యవరపు సంపూర్ణ



అశ్వరావుపేట ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వరావుపేట మండల ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "శ్రద్ధా భక్తులతో గణేశుడి పూజలు జరిపి, ఉపద్రవాలు తొలగి సమాప్తి, సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం అందరికీ లభించాలని ఆకాంక్షించారు. మండల ప్రజలందరూ సంతోషంగా, ఆనందంగా ఈ పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు.టౌన్ ప్రెసిడెంట్ సంపూర్ణ పిలుపు స్థానిక ప్రజల్లో ఉత్సాహాన్ని రేకెత్తించింది. టౌన్ మండలం మౌలిక సేవలకు ప్రాధాన్యత ఇస్తానని, ఆయా కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేసిన మాజీ జెడ్పిటిసి పైడి




దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్)- మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెద్ద గొల్లగూడెంలో గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా గెలుపొందిన విజేతలకు మాజీ జెడ్పీటీసీ, ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వరరావు పాల్గొని బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలిచిన ఓడిన స్నేహపూర్వకంగా తీసుకోవాలని, ఓడిన వారు మరల గెలవడానికి కృషి చేయాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, ఆయిల్ ఫెడ్ మేనేజర్ కళ్యాణ్, రైతు సంఘం నాయకులు అంకత ఉమామహేశ్వరరావు, నాయకపాడు సంఘం నాయకులు రావుల శ్రీనివాసరావు, బి ఆర్ ఎస్ మండల నాయకులు జలగం వాసు బాబు,మండల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఐక్య కార్యాచరణ

**–పోరాటాలతోనే సమస్యకు పరిష్కారం**
**–వివక్షతకు తెరదించండి, –ఐజేయు నగర సమావేశంలో**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం అనేక దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారని అత్యున్నత న్యాయస్థానం తీర్పుపై పునరాలోచన చేయాలని, బ్యూరోక్రసి చట్టసభల ప్రతినిధులతో జర్నలిస్టులను సరిపోల్చటం సరికాదనీ సమస్యకు పరిష్కారం పోరాటాలతోనే సాధ్యమవుతుందని ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ అన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం నగర కమిటీ సమావేశం మంగళవారం స్థానిక జడ్పీ మీటింగ్ హాల్లో జరిగింది. యూనియన్ నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామ్ నారాయణ మాట్లాడుతూ, మీడియా రంగంలో వచ్చిన మార్పులు కొన్నింటిని ఆహ్వానిస్తూనే, జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, కనీస వేతన అమలు తదితర విషయాలపై యూనియన్ నేతత్వంలో ఆందోళనలు చేపట్టక తప్పదన్నారు. నివాస స్థలాల పట్ల పాలకులు సరైన రీతిలో స్పందించడం లేదని ఇళ్ల స్థలాలు పంపిణీ చేసే అవకాశం ఉన్న చోట కూడా మోకాలడ్డుతున్నారని ,నివాస స్థలాల సాధన కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు సంబంధించి విద్య, వైద్యానికి సంబంధించి ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని హెల్త్ కార్డులు పనిచేయక జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు అన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో క్యాష్ లెస్ వైద్యం అందించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించి వేస్తున్నారని అన్నారు. నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై స్పందించాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే మార్గమని అందుకు సిద్ధం కావాలని రామ నారాయణ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు ఎం వేణుగోపాలరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, నర్వనేని వెంకట్రావు, జిల్లా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైస పాపారావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల భూపాల్ రావు, మహేందర్, స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు. జిల్లా కోశాధికారి జనతా శివానంద,నగర కార్యదర్శి జనార్ధనా చారి, కోశాధికారి ఏలూరి వేణుగోపాలరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నామా పురుషోత్తం, శ్రీనివాసరావు, కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి, పసుపులేటి సత్యనారాయణ, అప్పారావు, మేడి రమేష్,ఖమ్మం టీవీ శ్రీనివాస్, రజిని కుమార్ రెడ్డి, ఉదయ్ భాస్కర్, సింగం జనార్ధన్, రవి, భాను, ప్రకాష్, నాగేశ్వరరావు, బుర్రి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దిన గురువు రుణం తీర్చలేనిది

**– మా గురువర్యులు రాజనర్సయ్య ఫిట్‌నెస్, క్రమశిక్షణ ప్రతిఒక్కరికీ ఆదర్శం, – ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్**





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దిన గురువుల రుణం ఎప్పటికీ తీర్చలేనిదని ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్ అన్నారు. రిటైర్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ డోలీ రాజనర్సయ్య 86వ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఖమ్మం ఖానాపురం హవేలీ మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రమేష్ మాట్లాడుతూ... నిరంతరం ప్రజలతో కలిసి ఉంటే వృద్ధాప్య ఛాయలు రావు అంటూ రిటైర్డ్ తర్వాత కూడా వ్యాయామం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు దరిదాపుల్లోకి కూడా రావని ఇప్పటి తరానికి గురువర్యులు 86 ఏళ్ల డోలి రాజనర్సయ్య ఆదర్శంగా నిలుస్తున్నారని ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్ పేర్కొన్నారు. తన గురువు అయిన రాజనర్సయ్య ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని, నిత్యం వాకింగ్ చేస్తూ ఫిట్నెస్ గా ఉంటున్నారన్నారు. తాను ములుగు జిల్లా వెంకటాపురంలో రాజనర్సయ్య వద్ద చదువుకున్నానని గుర్తు చేసుకున్నారు. తమలాంటి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దినందుకు గురువును ఆయన కొనియాడారు. డోలీ రాజనర్సయ్య ఫిట్‌నెస్, క్రమశిక్షణ ప్రతి ఒక్కరిరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాకర్ ఆలేటి శ్రీనివాసరావుతో పాటు సుమారు 100 మంది వాకర్స్ పాల్గొన్నారు. అనంతరం ట్యాంక్‌బండ్ వద్ద మొక్కలు నాటారు.

# ఎస్సై రామారావు సహకారంతో ప్రభుత్వ హాస్పిటల్‌కు ఫ్రిజ్ అందచేత



**వైరా టౌన్(సూర్య న్యూస్):–** వైరా పట్టణ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమారిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ వారు ఫ్రిజ్ అందచేశారు.పసి పిల్లలకు సంబంధించిన వాక్సిన్,రోడ్డు ప్రమాదానికి సంబంధించి, ఇతర ఎమర్జెన్సీ మెడిసిన్ నిల్వఉంచేందుకు ఫ్రీజ్ అవసరమని పిహెచ్సి వైద్యులు బానోత్ బాలు, ఎస్ఐ పుష్పాల రామారావు దృష్టికి తీసుకు రాగానే స్పందించి సమారిటన్స్ ఫర్ ది నేషన్స్ ఎన్ జి. ఓ సంస్థ ప్రతినిధి రామ్ కుమార్ సహకారం తో మంగళ వారం ఫ్రిజ్ ను అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ పి.రామారావు మాట్లాడుతూ అత్యవసర మెడిసిన్ నిల్వ ఉంచేందుకు ఉపయోగపడే ఫ్రీజ్ ను అడగగానే వైరా ప్రభుత్వ హాస్పిటల్ కు అందచేసిన సమారిటన్స్ సంస్థ కు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో హాస్పిటల్ వైద్యులు డా బాలు, వెంకటేశ్వర్లు,సిబ్బంది సమారిటన్స్ ఫౌండర్ రాంకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ ర్యాగింగ్ పై యస్.బి.ఐ.టి. లో అవగాహనా సదస్సు





**ఖమ్మం (సూర్య బ్యూరో):** ర్యాగింగ్ విద్యార్థుల జీవితాలను చిద్రం చేస్తుందని ఖమ్మం ఖానాపురం హవేలీ సబ్ ఇన్స్పెక్టర్ గౌతమి తెలిపారు. మంగళవారం స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ గౌతమి మట్లాడుతూ ఏవిధమైన దుశ్చర్య అయినా అది మాటల ద్వారా కాని, చేతల ద్వారా కాని, మానసికంగా కాని, సెక్సువల్ గా కాని ఇతరులకు ఇబ్బంది కలిగించడం ర్యాగింగ్ గా పరిగణిస్తారని, విద్యార్థులు తెలిసితెలియక అజ్ఞానంలో ఇటువంటి తప్పిదాలకు పాల్పడి జీవితాలను నాసనం చేసుకోవద్దని సూచించారు.తమ కళాశాలలోని విద్యార్థులు క్రమశిక్షణను అవలంబించడం ద్వారా ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్ గా నిలబడగలిగామని, విద్యార్థుల మధ్య సఖ్యతను పెంపొందించడం ద్వారా సీనియర్ జూనియర్ అనే భేదం లేకుండా చేయగలిగామని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ర్యాగింగ్ కు బాధితులైన వారు ఆత్మవిశ్వాసం కోల్పోయి ఆత్మహత్యకు పాల్పడే అవకాశం ఉన్నందున ఇతరులతో పంచుకోవడం ద్వారా ధైర్యము పొందగలరని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు.పిల్లలలోని మార్పులను తల్లిదండ్రులు గమనించాలని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. ర్యాగింగ్ కు పాల్పడిన, బాధితులైన వారి వ్యక్తిత్వాన్ని గమనించాలని, మార్పులు చిన్నవిగా ఉన్నప్పుడే కౌన్సిలింగ్ అందిచాలని సూచించారు. తమ కళాశాలలోని యాంటీ ర్యాగింగ్ కమీటీని విద్యార్థులు వినియోగించుకొని తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చెల్లని చెక్కు కేసులో ఉపాధ్యాయునికి 6 నెలల జైలు

**– రూ. 9.లక్షల 10.పరిహారం చెల్లించాలంటూ సత్తుపల్లి కోర్టు తీర్పు**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** చెల్లని చెక్కు కేసులో ఓ ఉపాధ్యాయుడు కి 6 నెలల జైలు శిక్షతో పాటుగా రూ.9. లక్షల10 వేలు రూపాయలు పరిహారం కూడా చెల్లించాలని సత్తుపల్లి 6 వ అదనపు జిల్లా న్యాయ మూర్తి ఎం. శ్రీనివాసరావు మంగళవారం తీర్పు వెలువరించారు. కల్లూరు మండలం ముచ్చారం గ్రామానికి చెందిన ముదిగొండ్ల రామనరసింహారావు అనే ప్రైవేట్ లెక్చరర్ దగ్గర ఖమ్మం పట్టణానికి చెందిన బూరుగు జయరాజుకు అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడి 2015 లో రూ.8.లక్షల 50 వేలు అప్పుగా తీసుకుని 6 నెలల తరువాత రూ.9 లక్షల 10 వేలు కి చెల్లని చెక్కు ఇచ్చారు. ఈ కేసులో 2016 ఫిబ్రవరి లో సత్తుపల్లి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కోర్టు లో సీనియర్ న్యాయవాది పిన్నం జానకి రామారావు ద్వారా దాఖలు చేసిన కేసులో 2023 డిసెంబర్ లో 6.నెలల జైలు శిక్షతో పాటుగా రూ.9. లక్షల 10.వేలు పరిహారం చెల్లించాలని తీర్పు రావడంతో ప్రతివాది బూరుగు జయరాజు పై కోర్టు కు అప్పీల్ చేశారు. కాగా ఈ కేసు పూర్వాపరాలు పరిశీలించిన 6వ అదనపు జిల్లా న్యాయ మూర్తి శ్రీనివాసరావు కింది కోర్టు తీర్పును సమర్ధిస్తూ, చెల్లని చెక్కు ఇచ్చినందుకు గాను 6. నెలల సాధారణ జైలు శిక్షతో పాటు భాదితునికి రూ.9 లక్షల పరిహారం, ప్రభుత్వానికి రూ.10 వేలు చెల్లించలంటు తీర్పు నిచ్చింది. పై కోర్టులో కూడా కేసు గెలిచిన సీనియర్ న్యాయవాది పిన్నం జానకి రామారావు ను పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది. స్థానికులు అభినందించారు.

# భూభారతి దరఖాస్తులకు పట్టాలివ్వాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూభారతి పథకం ద్వారా రైతుల భూములకు తక్షణమే పట్టాలు ఇవ్వాలనిన్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, అఖిల భారత రైతుకూలి సంఘం. జిల్లా నాయకులు భుక్య హర్జా ప్రభుత్వాన్ని బుధవారము డిమాండ్ చేశారు.టేకులపల్లి లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి పథకం ద్వారా, సర్వే నిర్వహించి, సంవత్సరం పూర్తి అయినప్పటికీ ,ప్రభుత్వం రైతులకు పట్టాలను ఇవ్వలేదన్నారు.ఆగష్టు 15వరకు సర్వే అయిన ,ప్రతి రైతు కు పట్టాలు ఇస్తామని ,ప్రకటించిన ప్రభుత్వం రైతులకు పట్టాలను ఇవ్వలేదన్నారు. తక్షణమే పట్టాలు ఇవ్వాలని ,ఇవ్వని యెడల న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఅఖిల భారత రైతుకూలి సంఘం మండల కార్యదర్శి ఎట్టి నరసింహారావు, భూక్యా. నర్సింగ్, అనంతోజు. చంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకులు తుమ్మల యుగంధర్, బండి భాస్కర్





**అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వారావుపేట మండల ప్రజలకు మండల యువ నాయకులు తుమ్మల యుగంధర్, బండి భాస్కర్ వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదిదేవుడు వినాయకుడు సర్వ వఘ్నాలను తొలగించి, సమస్త ప్రజలకు సుఖసంతోషాలతో, శ్రేయస్సుతో ఉండాలని, ప్రతి కుటుంబం ఆరోగ్యం, అభివృద్ధి, సమృద్ధితో ముందుకు సాగాలని, ఈ పండుగ ద్వారా కొత్త ఆశలు, కొత్త ప్రారంభాలు మనందరికీ శుభంగా మారాలని కోరుకున్నారు. వినాయకుడి దివ్య ఆశీస్సులు మనమందరిని విజయాలతో తీర్చుమని నాయకులు కోరుకున్నారు. ప్రజల సౌకర్యాలు, అభివృద్ధి, ఆరోగ్యం, సుఖసంతోషాలు కలగాలని ఆశిస్తూ, గ్రామస్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## బెండాలపాడులో పర్యటించిన ఎమ్మెల్యే జారే



**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని బెండలపాడు గ్రామంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మంగళవారం పర్యటించారు. బెండాలపాడు లో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధికారులను ఆదేశించారు. ఈనెల 30వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి రానులను నేపథ్యంలో బెండలపాడు గ్రామమని సమస్యలు లేని గ్రామం గా తీర్చి దిద్దాలన్నారు.అలాగే ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న పైలాన్ పనులను పరిశీలించారు. గ్రామంలో డ్రైనేజీ, విద్యుత్, త్రాగునీరు,పారిశుధ్య పనులు, తదితర మౌలిక వసతుల ఏర్పాటులో రాజి పడేది లేదని సమస్య రహిత గ్రామం గా తీర్చిదిద్దాలన్నారు. ఇప్పటికే పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల కు రంగులు వేసి లోగో పెట్టాలని తెలిపారు. అనంతరం అయ్యన్నపాలెంలో హెలిప్యాడ్, దామెరచర్ల లో సభ ఏర్పాటు పనులను పర్యవేక్షించారు. ఆయన వెంట ఎంపీడీవో అశోక్, మిషన్ భగీరథ, విద్యుత్ శాఖ ఏఈలు సాయి కృష్ణ, నరసింహారావు, నాయకులు మాలోత్ భోజ్యా నాయక్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి,రమణ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే జారె పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకుడు చిన్న శెట్టి యుగంధర్



**దమ్మపేట,సూర్య(మేజర్న్యూస్) –** జిల్లాలోని చంద్రుగొండ మండలంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను మండల కాంగ్రెస్ నాయకులు, మున్నూరు కాపు సంఘం బాధ్యులు చిన్న శెట్టి యుగంధర్ మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.ఒక నియోజకవర్గ గిరిజన ఎమ్మెల్యే పై విమర్శలు చేసేటప్పుడు ఎవరు ఏమిటో తెలుసుకొని చేయాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అశ్వరావుపేట నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పై అవినీతి నిందలు వేయటం సరికాదన్నారు. జిల్లా మంత్రులపై ఎమ్మెల్యే పై మాట్లాడే ముందు తన స్థాయి తెలుసుకొని మాట్లాడాలని హితువు పలికారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసి జిల్లా అధ్యక్షుడు పదవి దక్కించుకున్న బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తమ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను విమర్శించే స్థాయి కాదన్నారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో అవినీతి జరిగిందని అనడంలో మీ డొల్లతనం బయటపడిందన్నారు. ఈ క్రమంలోనే ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలనే ప్రధాన లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృషి చేస్తుంటే బిజెపి నాయకులు ఓర్వ లేక అ వాకులు చవాకులు పేలుతున్నారంటూ తీవ్రంగా మండిపడ్డారు. అవినీతి జరిగిందని సాక్షాలతో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్రంలో యూరియా కొరత సృష్టించి ప్రభుత్వాన్ని అభాసపాలు చేయాలనుకునే కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాన్ని ముందు నిలదీయాలని స్పష్టం చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలే శ్రేయస్కరం..

### ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలే శ్రేయస్కరమని ఎర్రగుంట జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయ శంకర్ మహదేవన్ అన్నారు. మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినాయక చవితి పండగన పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణ విద్యార్థుల్లో సృజనాత్మక వెలకి తీసేందుకు గాను పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులచే మట్టి విగ్రహాల తయారు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా సిరామిక్ కుత్రిమ రంగులు వాడిన విగ్రహాలకు బదులుగ మట్టి విగ్రహాల ప్రతిమలను ప్రతిష్టించాలి, దీని ద్వారా పర్యావరణ పరిరక్షించిన వారు అవుతారని, విద్యార్థులందరూ తమ ఇళ్లల్లో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.పాఠశాల స్కౌట్స్, గైడ్స్, ఎంజిసి, ఎకో క్లబ్ విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబురావు బాలు సుశీల వసంత ప్రమీల రాణి, మోతిలాల్, సిబ్బంది మీరా, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# రైతాంగానికి యూరియా ఇవ్వడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**ఎరువుల కొరకు క్యూ లో నిల్చుని అవస్థలు పడుతున్న రైతులు**

**ఈనెల 28న జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో ఆందోళన కార్యక్రమాలు**

**తెలంగాణ రైతు సంఘం భద్రాద్రి జిల్లా అధ్యక్షులు నరేంద్ర కుమార్ పిలుపు**




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** రాష్ట్ర రైతాంగానికి సరిపడా యూరియా అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ ఆరోపించారు. ఈనెల 28వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో తెలంగాణ రైతు సంఘం(ఏఐకేఎస్)ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియా సరఫరాను తగ్గించడం దుర్మార్గమైన చర్య అని, రాష్ట్రంలోని రైతులకు వర్షాలకాలనికి సరిపడి యూరియాను అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. జిల్లాలోని సహకార సంఘ గోదాముల వద్ద తెల్లవారుజాము నుంచే రైతులు క్యూ లైన్ లు కట్టి యూరియా సంచుల కొరకు పడిగాపులు కాస్తున్నారని, రైతుల భాధలను పట్టించుకునే వారే కరువైయారని ఆవేదన వ్యక్తం చేసారు. యూరియా కొరకు రైతులు పడుతున్న ఇబ్బందులు కనిపిస్తున్నా జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలో యూరియా కొరత లేదని,రైతులు అందోళనలు చెందవద్దని ప్రకటనలు చేయడం విడ్డురంగా ఉందన్నారు.ప్రైవేటు వ్యాపారులు ఇదే అదునుగా యూరియా బస్తా రూ. 310 నుంచి రూ 350 వరకు అమ్మి సొమ్ము గడిస్తున్నారని,యూరియాతో పాటు మిగతా ఎరువులు, మందులను కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తామని అనడం సరైంది కాదని, అవసరం లేకున్న ఇతర ఫర్టిలైజర్ మందులను రైతులకు అంటగడుతున్న వారిపై వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో అలసత్వం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.సహకార సంఘ గోదాములలో యూరియా ఇతర ఎరువుల బస్తాలు లేకుండా దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం రామగుండం ఎరువుల కర్మాగారం నుంచి యూరియా తీసుకునే అంశంపై దృష్టి పెట్టలేదని,సాంకేతిక సమస్యలతో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిన ఆర్ఎఫ్ సిఎల్ లో మరమ్మతులు పూర్తిచేసి ఉత్పత్తి ప్రారంభిస్తే రైతులకు యూరియా సమస్య వచ్చేది కాదని అన్నారు.ఇప్పటి కైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ఈ వ్యవసాయ సీజన్‌కు సరిపడా యూరియాను అందించాలని చంద్ర నరేంద్ర కుమార్ ప్రభుత్వాలను డిమాండ్ చేసారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో వినాయక మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ

**కొత్తగూడెంఅర్బన్, సూర్య (మేజర్ న్యూస్) –** పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రైతు బజారు ఎదురుగా మట్టి గణనాథుల విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్, సెక్రెటరీలు జక్కుల రవి కుమార్ శ్రీరామనేని చలపతిరావు ట్రైనర్ ఉండేటి ఆనందకుమార్,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం...

**-జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు.కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయంలో మంగళవారం గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 988 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడుతుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది, బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని డిఎంహెచ్ఓ తెలిపారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని, లింగ నిష్పత్తి



సమానమయ్యే దిశగా కృషి చేయాలని, ఏ స్కానింగ్ కేంద్రంలో అధికంగా స్కానింగ్ లు అవుతున్నాయో పరిశీలించి ఆకస్మిక తనిఖీలు చేయాలని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా ప్రజల్లో ఆడపిల్ల అదృష్టమనే అవగాహనతో పాటు ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. పోస్టర్లు, కరపత్రాల ద్వారా చట్టం పై అవగాహన, ఆడపిల్లలు మగపిల్లలతో సమానమేనని, అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో రాణిస్తారనే విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. గర్భిణీ లపై అంగన్వాడీ, ఆశా లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కువగా 5, 6 వ నెలల్లో అబార్షన్ లకు అవకాశం ఉంటుందని, వీరు పరీక్షలకు వచ్చేలా ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, పీవో ఎంసిహెచ్ డా. చందు నాయక్, పీవో ఎన్సివి డా. పి. వెంకట రమణ, ఏడి కె. శ్రీనివాసరావు, డిఎంసి ఎస్డీ. సప్రీన్, జాగృతి ఎన్జిఓ ఎం. కుముదిని, అధికారులు, పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సావాలకు పటిష్టమైన బందోబస్తు..

**-చోరీ కేసుల ఛేదనలో పురోగతి..**

**-త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం మత్తులో వాహనాలు నడుపుతే కేసులు నమోదు**

**-పోలీస్ అధికారుల సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్..**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



వినాయక నవరాత్రి ఉత్సావాల సందర్భంగా ప్రజా భద్రతతో పాటు ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా అధికారులందరు సమష్టిగా కృషిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అదేశించారు. పోలీస్ కాన్ఫిరెన్స్ హాలో మంగళవారం జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...గణేశ్ విగ్రహాల ప్రతిష్ఠాపన మొదలునిమజ్జ నోత్సవం వరకు ఎక్కడ కూడా చిన్న పొరపాటుకు తావు లేకుండా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు. ముఖ్యంగా ఉత్సవాల్లో భక్తులకు, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలకగకుండా విధిగా మండపాలను సందర్శించి నియమ నిబంధనలు పాటించేలా చూడాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించడానికి సన్నద్ధమై ఉండాలని అన్నారు. విజుబుల్ పోలీసింగ్ కు తగిన ప్రాధాన్యతను ఇవ్వడంతో రాత్రివేళ్లలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే నేరాలపై డివిజన్ స్థాయి అధికారులు విధిగా సమీక్షించాలని , ఛార్జ్ షీట్లను సకాలంలో దాఖలు చేయడం అలవారుచుకోవాలని పోలీసు అధికారలకు సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో నేరాల రేటు విశ్లేషణ, శిక్ష విధించే రేట్లను పెంచడం వంటి విషయాలపై అధికారులు,





సిబ్బంది ఎప్పటికప్పడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.మహిళలపై, చిన్నారులపై జరిగే నేరాలు, మాదకద్రవ్యాల రవాణాను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ప్రధాన చోరీ కేసుల దర్యాప్తులో పురోగతి, మహిళలు, పిల్లలపై జరిగిన నేరాలు, వ్యవస్థీకృత నేర ముఠాలు మరియు మాదకద్రవ్యాల సంబంధిత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆన్నారు .రహదారుల్లో త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ తో పాటు మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులను నమోదు చేసి న్యాయస్థానంలో శిక్షలు పడేలా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ లా &అర్డర్ ప్రసాద్ రావు,ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహేమన్, రఘు, సాంబరాజు, మహేష్, సర్వర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవ నిర్వహకులకు పలు సూచనలు చేసిన

**-వైరా ఎస్సై పి రామారావు**



**వైరా టౌన్(సూర్య న్యూస్):-**

గణేష్ నవరాత్రి ఉత్సవ నిర్వాహకులకు స్థానిక మండల ఎస్సై పుష్పాల రామారావు పలు కీలక సూచనలు చేశారు.మండపం నిర్మాణంలో జాగ్రత్తలు పాటించాలని,నాణ్యత కలిగిన సామాగ్రితో మండపం నిర్మించాలని, వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని గాలులను తట్టుకునేలా నిర్మాణం చేయాలని,ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా మండపం నిర్మించాలని, భక్తులు పార్కింగ్ కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని,స్థానికులు సత్ప్రవర్తన కలిగిన వారిని వాలంటీర్లుగా నియమించుకోవాలని, వాలంటీర్లకు ఐడి కార్డులు ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని, రాత్రిపూట వాలంటీర్లు మండపం దగ్గరే ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని, క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే మండపంలోకి భక్తులను అనుమతించాలని, విద్యుత్ కనెక్షన్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, మండపాల దగ్గర టపాకాయలు మందు గుండు సామాగ్రి ఉంచరాదని, మండపంలో ఎమర్జెన్సీ లైట్స్ అందుబాటులో ఉంచుకోవాలని, జనరేటర్ వాడేవారు ఇంధనాన్ని మండపం సమీపంలో ఉంచకూడదని, సాంస్కృతిక కార్యక్రమాలు సమయంలో భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలని, అగ్ని ప్రమాదాలు కారణమయ్యే వస్తువులను మండపం సమీపంలో ఉంచవద్దని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సౌండ్ సిస్టం వినియోగించాలని, ఆసుపత్రిలో విద్యాలయాల సమీపంలో మండపాలు సౌండ్ సిస్టం విషయంలో నిబంధన పాటించాలని, నిమజ్జనం కోసం కేటాయించిన రూట్లోనే వెళ్లాలని సూచించారు.

## జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీజే బృందం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎం.పి. జే) అధ్యక్షులు షేక్ ఖాసిం, తన బృం దంతో కలిసి నూతన కలెక్టరేట్‌లో, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ ముజాహిద్‌ను మర్యాద పూర్వకంగా కలసి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. అధికారి ముజాహిద్ కూడా సంస్థ ప్రతినిధులతో సానుకూలంగా స్పందించి సహకారం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఎంపీజే జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ఎ. గఫార్, కోశాధికారి ఎం.డి. హకీమ్, కార్యదర్శి సయ్యద్ రఫీ, సభ్యులు ఎం.డి. పాషా తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులనే పూజించండి

**-ప్రచార పత్రాలను విడుదల చేసిన సిఐ సాగర్**



**వైరా టౌన్(సూర్య న్యూస్):-**


శ్రీ మొల్ల స్వచంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతులనే పూజించండి అనే ప్రచార పత్రాలను మంగళవారం వైరా సిఐ సాగర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మట్టి గణపతి విశిష్టతలని తెలియచేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైరా మొల్లమాంబ కుమ్మర సంఘం నాయకులు గుమ్మడిదల వెంకట నారాయణ,సంగెపు వెంకటేశ్వర్లు(%వా×జ%),గుడిమెట్ల రవి,విలాసాగరం నరేష్,దరిపల్లి మధు, మల్లికార్జున్,వెలిశాల కరీం, వేణు తదితరులు పాల్గొన్నారు.

# దేవుడు వరమిచ్చిన...కరుణించని పూజారి...

**-ప్రభుత్వం సిసి రోడ్లకు నిధులు మంజూరు చేసిన..ప్రారంభించిన పనులు..ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజానీకం.**

**ఖమ్మం నగరం సూర్య న్యూస్ ఆగస్టు 26**

ఖమ్మం మహానగరంలోని కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ రైల్వే కాలనీలోని అనేక రోజులుగా ప్రజలు రోడ్లు దుస్థితి అధ్వానంగా ఉండటంతో నానా రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .అయినప్పటికీ ఇటీవల ప్రభుత్వం ద్వారా రైల్వే కాలనీలోని కొన్ని రోడ్లకు సిసి రోడ్ల పనుల నిమిత్తం నిధులు మంజూరైనప్పటికీ పనులు మాత్రం ఒకటి రెండు రోడ్లు మినహా మిగతా రోడ్లో పనులు మాత్రం ప్రారంభం కావడం లేదని కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దేవుడు కరుణించినపూజారి వరం ఇవ్వటం లేదనిచందాగా పరిస్థితి నెలకొన్నది. ప్రధానంగా కాలనీలోని సిసి రోడ్లకు నిధులు మంజూరయ్యే నెలలకు నెలలు కదుస్తుంది అయినప్పటికీ కాంట్రాక్టర్స్ కొన్ని ఏరియాల్లో ప్రారంభించారు కానీ మరికొన్ని ఏరియాల్లో సిసి రోడ్డు పనులు ప్రారంభించకపోవడంతో రైల్వే కాలనీవాసులు రోడ్ల మీద ఉన్నటువంటి బురద గుంతలు గుంతలు గా ఉన్నటువంటి లోతైన గుంటలు రోడ్డు మీద ఉండటంతో ప్రజలు ప్రయాణాలు చేయటానికి ఇంట్లో నుండి ఆరు బయటకు రావటానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పక్కనే ఉన్న రోడ్లు సదర కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టినప్పటికీ మిగతా రోడ్లు మరొక కాంట్రాక్టర్కు కేటాయించడంతో ఆ రోడ్డు పనులు మాత్రం నేటి వరకు నిమ్మకు నీరెత్తినట్లు పనులు ప్రారంభించకపోవడంతో కాలనీవాసుల నుండి పలు విమర్శలకు తావిస్తోంది.సదర కాంట్రాక్టర్ పనులు వెంటనే ప్రారంభించాలని లేనియెడల కాంట్రాక్టర్ గా పనులు తీసుకున్నటువంటి సీసీ రోడ్డు పనులను వెంటనే రద్దుచేసి మరో కాంట్రాక్టర్కు ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు అధికారులు కేటాయించాలని ఈ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి వర్షాకాల సీజన్లో రోడ్లపై ఉన్నటువంటి బురదమయం ,చెరువును తలపించే విధంగా రోడ్లపై ఉన్నటువంటి నీరు నిలువ తదితర సమస్యల పట్ల ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.దీనికి తోడు కాలనీలోని ఖాళీగా ఉన్నటువంటి ప్లాట్ లలో ఇసుక పురుగులు చేరి పాములు ఇతర జీవులు ఖాళీ ప్లాట్లను అడ్డాగా చేసుకొని విపరీతంగా సంచరించటంతో పాములు కాలనీలోని ఇండ్లలోకి రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు .ఇటీవల కాలంలోనే వరుసగా ఇండ్లలోకి పాములు రావడంతో గమనించినటువంటి కాలనీవాసులు వాటిని చంపేస్తున్నారు.పట్టపగలు సైతం పాములు కాలనీలోని కాల్ మీ ప్లాట్ ల నుండి ఇండ్లలోకి రావడం ప్రజలను మరింత భయాన్ని కలిగిస్తుంది.అదేవిధంగా కాలనీలోని



విద్యుత్తు స్తంభాలు తక్కువ వ్యక్తులు ఉండటం రెండు వైపు లా కరెంటు పోల్స్ ఉండటం నడిరోడ్డు మీద విద్యుత్తు పోల్స్ ఉండటం ఉన్నటువంటి విద్యు త్తు పోల్సుకు కొన్ని చోట్ల మిన హా మరికొన్ని చోట్ల ఎల్విడి లైట్లు కూడా ఏర్పాటు చేయకపో వడంతో రాత్రి సమయంలో ప్రజలు పాములు బెదడతో నానా రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గతంలో దెబ్బతిన్న రోడ్లు అధ్వానంగా ఉండి బురదమయంగా ఉండటంతో పాటు మరల మొదలైన వర్షానికి రోడ్లన్నీ గుంతలు ఏర్పడి బురదమయంగా ఉండటం రోడ్డు మీదకు రావాలంటే చెరువు ని తలపించే విధంగా నీరు చేరుండటం ఆరుబయట కాలు పెట్టాలంటేనే కాలనీవాసులు తమ ఆవేదన వ్యక్తపరుస్తూ భయపడుతున్నారు.ఇప్పటికైనా సంబంధించి నటువంటి ప్రజాప్రతిని ధులు ఉన్నత అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు బాధ్యత తీసుకొని ఈ ప్రాంతంలోని అభివృద్ధికి పాటుపడాలని కాలనీవాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# త్రివేణిలో మహాగణపతికి మహానీరాజనం

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వివిధ రూపాలలో పర్యావరణహిత వినాయక విగ్రహాలను తయారుచేసి విగ్రహాలకు శాస్త్రోచిత పూజలను నిర్వహించి విద్యార్థులకు ప్రసాదాలను పంచడం జరిగింది. విద్యార్థులకు ఎకో ఫ్రెండ్లీ గణేశ విశిష్టతను తెలిపేలా కరపత్రం ను పంచారు. తల్లిదండ్రులకు ప్రత్యేకంగా ఎకో ఫ్రెండ్లీ గణేశ కాంపిటీషన్ ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆరాధన అంటే విఘ్నేశ్వరుని రూపంలోని ప్రత్యేకతలు అర్థం చేసుకొని మానవులు దానికి అనుగుణంగా జీవనము కొనసాగించాలని తెలియజేస్తూ విగ్నేశ్వరుని రూపంలో ఏనుగు తల బుద్ధి బలానికి పెద్ద బొజ్జ సృష్టి యోగ రహస్యాలు కలిగిన స్థానం చిన్ని కన్నులు తీక్షణమైన దృష్టికి పెద్ద చెవులు చక్కని మాటలు వినడానికి నాలుగు భుజాలు చతుర్విధ పురుషార్థాల సాధనకు మూషిక వాహనం కోరికలను అదుపులో ఉంచుకోవడానికి చిహ్నాలు అని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల భక్తికి బుద్ధి బలానికి అద్భుతమైన కార్యశక్తికి విగ్నేశ్వరుడు చిహ్నమని



వినాయక నవరాత్రులు అంటే కేవలం ఉత్సవం కాదని అది మానవ జీవనానికి పరిణామం అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణేశుని స్మరిస్తూ భక్తి శ్రద్ధలతో పాటలు పాడుతూ మరియు నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మధిర ఆర్టీసీ సిబ్బందికి ప్రగతి చక్రం పురస్కారాలు

**- పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



రీజియన్ స్థాయిలో 7 ఆర్టిసి డిపోలలో విధుల పట్ల ఉత్తమ ప్రతిభ కనబరిచిన మధిర టి.ఎస్. ఆర్టీసీ సిబ్బందికి ప్రగతి చక్రాల పురస్కారాలను మంగళవారం ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ చేతుల మీదుగా శాలువాలు కప్పి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహిస్తేనే ఆర్టీసీకి ఆదాయం పెరుగుతుందన్నారు. డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, అకౌంట్ ఆఫీసర్ జోస్నా , పర్సనల్ ఆఫీసర్ సంపత్ కుమార్, మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని అన్ని డిపో మేనేజర్ లు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మధిర డిపో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**



రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు. ప్రతి ఒక్కరి జీవితంలో ఏర్పడే సకల విఘ్నాలను వినాయకుడు తొలగించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వినాయకుడిని ప్రార్థించారు. పరమ పవిత్రమైన వినాయక చవితి పర్వదినం సందర్భంగా మనందరం ఇళ్లలో మట్టి వినాయకుడిని పూజిద్దామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. మట్టి వినాయకుడిని పూజించడం పర్యావరణంకు మేలుచే యడంతో పాటు అది మన సంస్కృతి అని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి మండపంలోను మట్టి వినాయకులను పెట్టి పూజించి మన సంస్కృతిని, పర్యావరణాన్ని కాపాడుకుందాం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఊరూరూరా వెలసిన వినాయక మండపాలను ఈ ఏడాది ప్రజా ప్రభుత్వం ఉచిత విద్యుత్ ను అందిస్తోంది. వినాయక మండప నిర్వాహకులు అందరూ అధికారులు సూచించిన భద్రతా ప్రమాణాలు అన్ని పాటించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

# జంగా గురునాథరెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



పర్యావరణ పరిరక్షణకు, మట్టి వినాయక విగ్రహాల వల్ల రంగుల కలుషితమైన ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడకం తగ్గి పర్యావరణా నికి మేలు జరుగుతుందని బీసీ కాలనీ ప్రధానోపాధ్యాయులు జంగా గురు నాథ్ రెడ్డి అన్నారు. మండల పరిధి లోని బనిగండ్లపాడు గ్రామంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తా వద్ద మంగళవారం వినాయక చవితి పండగ సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలను జంగ గురునాథ్ రెడ్డి, హై కేర్ హాస్పిటల్ అధినేత ఎండి ప్రవీణ్ రెడ్డి, శివాలయం కమిటీ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి,దాతలు దంతాల. శివకుమార్ శీలం.నాగభూషణ్ రెడ్డి, కుటుంబరావు, నరసింహారెడ్డి,సహకారంతో 400 మట్టి వినాయక ప్రతిమలను వారి చేతుల మీదుగా ప్రజలకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్ట్ ఆఫ్ పారిస్ తో తయారైన విగ్రహాలను పూజించడం, నిమజ్జనంలో నీరు లో కలుషితమై పర్యావరణానికి ముప్పుగా మారుతుందని అందుకే గణేష్ ఉత్సవాల్లో మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని దేశంతో మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం వెంకటేశ్వర్ రెడ్డి, గూడూరు సత్యనారాయణరెడ్డి, నీలం వెంకట్, గుర్రాల నాగభూషణ్ రెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, మర్రి.వీర్రాజు,వేమిరెడ్డి విజయరెడ్డి, యన్నం శివ,వీసం. సంతోష్ మణికంఠ ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు వినాయక చవితి శుభాకాంక్షలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



వినాయక చవితి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ పండుగ సందర్భంగా మనమందరం పర్యావరణానికి మేలు చేసే మట్టి గణపతులను ప్రతిష్ఠించుకుని నవరాత్రోత్సవాలు పూజలు చేద్దామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు.పాడిపంటలు,సుఖ శాంతులతో తెలంగాణ వర్థిల్లాలని,సర్వ విఘ్నాలు తొలగిపోవాలని గణనాథుడిని ఎంపీ రవిచంద్ర ప్రార్థించారు.

# చదువుతో కూడిన క్రమశిక్షణతో ఏదైనా సాధ్యం - ఎమ్మెల్యే రాగమయి

-మనిషికి విలువ నిచ్చేది చదువు మాత్రమే

- కుటుంబ ఆర్థిక పరిస్థితులు మార్చగలిగే శక్తి చదువుకి ఉంది

- విద్యార్థులకు వివరించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ప్రతి పేద కుటుంబ ఆర్థిక పరిస్థితులను మార్చగల శక్తి కేవలం ఒక్క చదువు మాత్రమే ఉందని మన దగ్గర నుండి ఎవరు దోచుకోలేనిది చదువు మాత్రమేనని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలం అడివి మల్లెల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల & కళాశాల లో ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ సంస్థ ఆధ్వర్యంలో మోటివేషన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్




విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాటా ్డుతూ చదువుని స్థిరాస్తిగా భావించిన ప్రతి ఒక్కరూ కూడా ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని అన్నారు. 22 సంవత్సం ాలు తలదించుకొని కష్టపడి బతికితే, తరువాత 70 సంవత్సరాలు తలెత్తుకొని బతుకు వచ్చు అది కేవలం చదువుతో మాత్రమే సాధ్యమని అన్నారు. అందుకు తామే నిదర్శనమని అన్నారు. చదువుకి ఉండే విలువ ఈ ప్రపంచంలో దేనికి ఉండదని మన దగ్గర నుంచి ఎవరైనా దోచుకోలేనిది చదువు మాత్రమేని విద్యార్థులకు వివరించారు. చదువుతో కూడిన క్రమశిక్షణ ఉంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు. విద్యార్థి



దశలో అనుకున్నది సాధించారంటే తప్పకుండా నెరవేరుతుందని తెలిపారు. చెడు వ్యసనాలకి దూరంగా ఉండండని చెడు వ్యసనాలు, చెడుకి ఎంత దూరంగా ఉంటే మీరు అంత మంచి స్థానంలో ఉంటారని సూచించారు. తల్లిదండ్రులను గురువులను పెద్దలను గౌరవించాలని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ాధ్యాయులు, ఉపాధ్యాయులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్య సక్సెస్ హై స్కూల్ విద్యార్థులను అభినందించిన స్థానిక కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకట్

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**




సూర్య సక్సెస్ హై స్కూల్ విద్యార్థులచే మట్టి గణ పతి విగ్రహల తయారీ పోటీ పరీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 24వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకట్ పాల్గొన్నారు . విద్యార్థులు తయారు చేసిన విగ్రహాలను పర్యవేక్షించి అభినందించారు . సులభంగా కరిగిపోయే పదార్థాలతో విగ్రహాలు తయారు చేయబడ్డాయి ఈ విగ్రహాలను పూజించిన తర్వాత నిమజ్జనం చేస్తే సులభంగా నీటిలో కరిగిపోతాయని అన్నారు . ఈ కార్యక్రమంలో స్కూల్ స్టాఫ్ , విద్యార్థులు పాల్గొన్నారు .

## పర్యావరణ పరిరక్షణలో భాగంగా 24వ డివిజన్లో మొక్కలు , మట్టి వినాయకులు పంపిణీ

**- స్థానిక కార్పొరేటర్ కమర్తపు మురళి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరంలో 24వ డివిజన్ నందు వన మహోత్సవం సందర్భంగా స్థానిక కార్పొరేటర్ కమర్తపు మురళి చేతుల మీదుగా 600 మొక్కలు , 100 మట్టి వినయక విగ్రహాలను పంపిణి చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు నాటిన ప్రతి మొక్కను పరిరక్షించాలని , రంగురంగుల విగ్రహాలు వద్దు మట్టి విగ్రహాలే ముద్దు . పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలి . ప్లాస్టర్ ఆఫ్ పారిస్ లాంటి రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి కాలుష్యం పెరిగి , జీవజాలానికి ప్రమాదం ఏర్పడటంతోపాటు రసాయనిక రంగు వాడకం ఆరోగ్య పరంగా కూడా ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు . అందుకే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ నివారించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు గంగిశెట్టి శ్రీనివాస్ , షేక్ గౌస్ , రేఖ లక్ష్మణ్ , సురమనేని సురేష్ , వరద వెంకన్న , పోలూరి నాగార్జున , డివిజన్ మహిళ అధ్యక్షురాలు రేఖా భార్గవి , యలమంది లక్ష్మి , మరికంటి అనూష , పొనుగోటి స్వప్న , ఆర్ పి లు షేక్ జాన్ బి , శ్రీదేవి , గార్డెన్ సూపర్వైజర్ వాడగల సైదులు , డివిజన్ జవాన్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

# పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాలను వాడండి

**-మౌంట్ ఫోర్ట్ హైస్కూల్ గుట్టల బజార్**

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**



గుట్టల బజార్ ఏరియాలోని మౌంట్ ఫోర్ట్ హైస్కూల్లో పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా మట్టి గణపతి విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం సత్యమార్గం సర్వీసెస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఎస్ అనిత , యం వి మంజుల మట్టి గణపతి విగ్రహాలపై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చురుకుగా పాల్గొని మట్టి వినాయకుడిని తయారుచేసి అందరినీ ఆశ్చర్యపరిచారు . పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రదర్ జాన్ పాల్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా జరుపుకోవాలని తల్లిదండ్రులకు , విద్యార్థులకు పిలుపునిచ్చారు . ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన విగ్రహాల వల్ల జల వనరులు , భూమి కలుషితమై పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోందని దీనిని నివారించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మట్టి గణపతి విగ్రహాలను మాత్రమే ప్రతిష్ఠించాలని తెలియజేశారు . విద్యార్థులు పర్యావరణ స్పృహను



పెంపొందించడానికి పాఠశాల ఆవరణలో మట్టి గణపతి కార్యక్రమం నిర్వహించారు . తద్వారా రాబోయే తరాలకు ఆరోగ్యక రమైన వాతావరణాన్ని అందించగలమని కోరారు . మట్టి గణపతిని పూజించడం వల్ల పర్యావరణాన్ని కాపాడటంతో పాటు , ఆధ్యాత్మికంగానూ ఎంతో మేలు కలుగుతుందని , ఇది మన సంస్కృతిలో భాగమని గుర్తుచేసింది . ఈ పండుగను భక్తితో పాటు పర్యావరణ స్పృహతో జరుపుకో వాలని విజ్ఞప్తి చేశారు . ఈ యొక్క కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జోష్ , ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు , విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు .

## 25వ డివిజన్లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ సూచన మేంకు 24వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకట్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు . 45 రోజుల లోపు ఇంటి నిర్మాణము పనిని మొదలు పెట్టి సంవత్సరములోపు ఇంటిని పూర్తి చేసుకోవలని , ఇంటి నిర్మాణము 400 చదరపు అడుగుల విస్తీర్ణము తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా ఆర్ సి సి స్లాబుతో నిర్మించుకోవాలని , రెండు గదులతో పాటు వంట గది , మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించవలని , తదుపరి లబ్దిదారుడు అనర్హతగా తేలినా , నిభందనలకు విరుద్ధముగా ఇల్లు నిర్మించినట్టు తేలినా ఇంటి మంజూరును రద్దు చేస్తూ , అప్పటి వరకు చెల్లించిన బిల్లుల మొత్తము ఆర్ ఆర్ చట్ట ప్రకారము తిరిగి వసూలు చేయబడును అని , ఇంటి నిర్మాణమునుకు మంజురైన రూ. 5,00,000/- లకు ఈ క్రింద చూపబడిన నిర్మాణ దశలలో లబ్దిదారునకు బిల్లులు చెల్లింపులు చేయబడును . మొదటి బిల్లు బేస్మెంట్ నిర్మించిన తర్వాత 1,00,000/- , రెండవ బిల్లు గోడలు కట్టిన తర్వాత 1,00,000/- , మూడవ బిల్లు స్లాబు వేసిన తర్వాత 2,00,000/- , చివరి బిల్లు ఇంటి నిర్మాణము పూర్తి అయిన తర్వాత 1,00,000/- (మరుగుదొడ్డి, ప్లాస్టరింగ్, తలుపులు అమర్చిన తర్వాత) వస్తాయని సూచించారు . ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ నీరీష , డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## మామిళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా వినాయక చవితి వేడుకలు





**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**



ఖమ్మం జిల్లా స్థానిక మామిళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా వినాయక చవితి వేడు కలు నిర్వహించారు .అందులో భాగంగా వినాయకుని ప్రతి ష్టించి చక్కగా పూజలు చేసి వినాయకుని కథను చెప్పుకొని దానితోపాటు పిల్లలందరికీ వినాయకుడు పండగ విశిష్టతని తెలియజేస్తూ, ఆది పూజల అందు కునే వినాయకునికి జై కొడుతూ చక్కగా పండ్లు ప్రసాదాలు దేవునికి నివేదించి విఘ్నాలు రాకుండా చక్కగా కాపాడమని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లం పేట శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , ఏజీఎం చేతన్ , ప్రిన్సిపల్ నీర జ, పిపిటి కోఆర్డినేటర్ గౌతమి ,పిపిటి ఇంచార్జి గీత ,మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులందరూ చక్కగా పాల్గొన్నారు.

## జంగా గురునాథరెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** పర్యావరణ పరిరక్షణకు, మట్టి వినాయక విగ్రహాల వల్ల రంగుల కలుషితమైన ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడకం తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుందని బీసీ కాలనీ ప్రధానో పాధ్యాయులు జంగా గురునాథ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తా వద్ద మంగళవారం వినాయక చవితి పండగ సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలను జంగ గురునాథ్ రెడ్డి, హై కేర్ హాస్పిటల్ అధినేత ఎండి ప్రవీణ్ రెడ్డి, శివాలయం కమిటీ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి,దాతలు దంతాల. శివకుమార్ శీలం.నాగభూషణ్ రెడ్డి, కుటుంబరావు, నరసింహారెడ్డి,సహకారంతో 400 మట్టి వినాయక ప్రతిమలను వారి చేతుల మీదుగా ప్రజలకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా




వారు మాట్లాడుతూ ప్లాస్ట్ ఆఫ్ పారిస్ తో తయారైన విగ్రహాలను పూజించడం, నిమజ్జనంలో నీరులో కలుషితమై పర్యావర ణానికి ముప్పుగా మారుతుందని అందుకే గణేష్ ఉత్సవాల్లో మట్టి వినాయక ప్రతిమ లను పూజించాలని దేశంతో మట్టి వినా యక ప్రతిమలను అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం వెంకటేశ్వర్ రెడ్డి, గూడూరు సత్యనారా యణరెడ్డి, నీలం వెంకట్, గుర్రాల నాగభూషణ్ రెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, మ్రి.వీర్రాజు,వేమిరెడ్డి విజయరెడ్డి, యన్నం శివ,వీసం. సంతోష్ మణికంఠ ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పులి గుండాలలో రాష్ట్ర ఫారెస్ట్ అకాడకి శిక్షణ




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 40 మంది ఎఫ్ బి ఓ లు శిక్షణలో భాగంగా పులిగుండాల ప్రాజెక్టుని సందర్శించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో పెనుబల్లి మండలంలోని పులిగుండాల ప్రాజెక్టుని ఏకో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్న విధి విధా నాలను అకాడమీ అధికారులు వివరిం చారు. పులిగుండాల అటవీ ప్రాంత ంలోని అరుదైన పక్షి జాతులు, వన్యప్రాణులు, అటవీ సంరక్షణ ఇతర అంశాలపై అకాడమీ అధికారులు శిక్షణ పొందుతున్న ఎఫ్బి ఓలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ శిక్షణ ఉన్నతాధికారులు, ఎఫ్బిఓ, ఎఫ్ ఆర్ వో, బీఆర్వో, ఎఫ్ ఎస్ ఓ లు అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలతోని పర్యావరణ పరిరక్షణ

**- మాదినేని సునీత**



**వైరా సూర్య ఆర్సిబు:-** పర్యావరణ పరిరక్షించేందుకు మట్టి విగ్రహాలతోనే పండుగ జరుపుకోవాలని ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత అన్నారు భవిష్యత్తు తరాల కోసం పర్యావరణాన్ని కాపాడాలంటే మట్టి విగ్రహాలు వినియోగం తప్పనిసరి సునీత అన్నారు వైరా సాయిబాబా మందిరంలో మందిర కమిటీ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత పర్యావరణ ప్రేమికులు పర్యావరణ రక్షణలో ముందుండి అవగాహన కల్పించాలని ప్రతి ఇంట మట్టి విగ్రహాలని ప్రతిష్టించి పూజించాలని తెలిపారు మట్టితో చేసిన గణపతి విగ్రహ ప్రయోజనాలు హిందూ మత గ్రంథాల పురాణాలు కూడా ప్రస్తావించారని మట్టితో చేసిన వినాయకుడి విగ్రహం పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా ఇలా పూజించడం ద్వారా వినాయకుడికి పూజాఫలం కూడా సిద్ధిస్తుందని అన్నారు ప్రతి ఏడాది ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల పట్ల జలమార్గాలు చెరువులు వాగులు నదులు తీవ్రంగా కలిసిన అవుతున్నాయని ఈ రసాయన ప్రభావం వల్ల నీటి జీవ వ్యవస్థ నాశనం అవుతుందని అన్నారు విగ్రహ పంపిణీ కార్యక్రమంలో శిరిడి సాయిబాబా మందిర కమిటీ అధ్యక్షులు పొడపాటి నాగేశ్వరరావు సెక్రటరీ లగడపాటి బోస్ కోశాధికారి తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ మిద్దె సుబ్బారావు పోశం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## ఉచిత గణపతి మట్టి విగ్రహాల పంపిణీ



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సత్తుపల్లి మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిరాణా మర్చంట్స్ కళ్యాణమండపం అధ్యక్షులు శ్రీ గుడిమెట్ల గాంధీ విచ్చేసి భక్తులకు గణపతి మట్టి విగ్రహాలని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత 15 సంవత్సరాలుగా వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ మరియు ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాలు పంపిణీ చేయడమే కాకుండా ఉత్సవాలలో మట్టి విగ్రహానికి పూజలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ సంవత్సరం 1500 మట్టి విగ్రహాలని పంపిణీ చేస్తున్నట్టుగా ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు సోమిశెట్టి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు గుండు ఉమామహేశ్వరరావు నీలాద్రి ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ గంగిశెట్టి జగదీష్ కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షులు షరాబు శివనాథ ప్రభు రతికంటి సత్యబాబు, ప్రసాద్, రామకృష్ణ, సత్యనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** వినాయక చవితిని పురస్కరించుకొని కీ?శే? మానుకోట వెంకటేశ్వరరావు - చిట్టెమ్మ దివ్యా శ్రీసులతో సత్తుపల్లి లో గత 8 సంవత్సరాలుగా మాధురి మెడికల్ , జ్యూస్ సెంటర్ అధినేత మాధురి మధు ఆధ్వర్యంలో జరుగుతున్న మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించి, ప్రజలకు విగ్రహాలను పంపిణీ చేసినారు .ఈ కార్యక్రమంలో కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, శీలపురెడ్డి హరి కృష్ణారెడ్డి, మోరంపూడి ప్రభాకర్, చాంద్ పాషా, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, మీదే శ్రీను, వేదుల నాగు, తదితరులున్నారు.

## ఐ ఐ టి విద్యార్థికి స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత

**- కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతుల మీదుగా ఐ ఐ టి విద్యార్థికి రూ 1,11,600 ఆర్థిక సహాయం అందించిన స్ఫూర్తి ఫౌండేషన్**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఆగస్టు 26 :** వైరా మండల పరిధి పుణ్యపురం గ్రామానికి చెందిన చెరుకూరి సాంబమూర్తి లలిత దంపతుల కుమార్తె నివేదిత ఐ ఐ టి రెండవ సంవత్సరం దుర్గాపూర్,పశ్చిమ బెంగాల్లో చదువుతుంది. ఆర్థిక పరిస్థితి చదువుకు అడ్డంకిగా మారింది. వీరు గత నెలలో ఖమ్మం కలెక్టరేట్ గ్రీవెన్స్ లో అప్లికేషన్ పెట్టడంతో స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు వరక రామారావు వెంటనే స్పందించి అజ్ఞాత యన్ ఆర్ ఐ ధాత దాతృత్వంతో వారికి ఆర్థిక సహాయం అందించుటకు ముందుకు వచ్చారు, తద్వారా ఖమ్మం కలెక్టర్ సూచనల మేరకు మంగళవారం కలెక్టరేట్ కార్యలయం నందుకలెక్టర్ చేతుల మీదుగా రామారావు విద్యార్థి తల్లిదండ్రులకు మెదటి విడతగా రూ 55,800 /- చెక్కును అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాజశేఖర్ స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్ ఉబ్బన బాబురావు పాల్గొన్నారు. చెక్కును అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఉయ్యూరు శ్రీవ్యాల్ కి స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావు కి విద్యార్థి తల్లిదండ్రులు, కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా మదర్ థెరిసా జయంతి

**- నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్**
మదర్ థెరిసా జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గల మదర్ థెరిసా విగ్రహానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పిం చినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఐక్యమత్యానికి దారి చూపగలిగేది కేవలం పవిత్రమైన ప్రేమ అంటూ ఎంతో మంది అనాధలకు ప్రేమ పంచిన మదర్ థెరిసా జయంతి సందర్భంగా ఆ గొప్ప ప్రేమ మూర్తికి ఘననివాళులు అర్పించటం గొప్ప విషయం అని అన్నారు.సత్తుపల్లి మండలం, పట్టణ, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మధిర ఆర్టీసీ సిబ్బందికి ప్రగతి చక్రం పురస్కారాలు

**- పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** రీజియన్ స్థాయిలో 7 ఆర్టిసి డిపోలలో విధు ల పట్ల ఉత్తమ ప్రతిభ కనబరిచిన మధిర టి.ఎస్. ఆర్టీసీ సిబ్బందికి ప్రగతి చక్రాల పురస్కారాలను మంగళవారం ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ చేతుల మీదుగా శాలువాలు కప్పి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహిస్తేనే ఆర్టీసీకి ఆదాయం పెరుగుతుందన్నారు. డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, అకౌంట్ ఆఫీసర్ జోస్నా , పర్సనల్ ఆఫీసర్ సంపత్ కుమార్, మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని అన్ని డిపో మేనేజర్ లు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మధిర డిపో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థులచే మట్టి విగ్రహాల తయారీ

సూర్య ప్రతినిధి, ఖమ్మం

పర్యావరణ పరిరక్షణకు, సాంప్రదాయ విలువలకు మట్టి వినాయకుడు. శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లంపాటి శ్రీధర్ స్థానిక మమతా హాస్పిటల్ రోడ్ లోని శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ నందు విద్యార్థులు మంగళవారం మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని వారి సృజనాత్మకత, నైపుణ్యాలు ప్రదర్శించారు.

విద్యార్థులలో మట్టి వినాయకుడిని తయారు చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణ సృజనాత్మక విలువలు పెంపొంది కళా నైపుణ్యాల అభివృద్ధి సాంప్రదాయ విలువలను నేర్పడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని, విద్యార్థులు మట్టితో వినాయకుడు విగ్రహాలను తయారు చేయడం ద్వారా ప్రకృతితో అనుబంధాన్ని పెంచుకోవడం కాకుండా పర్యావరణహితమైన పద్ధతులను నేర్చుకుంటారు అని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ తెలిపారు. డైరెక్టర్ శ్రీవిద్య



మాట్లాడుతూ మట్టి వినాయకుడిని తయారు చేయడం వల్ల రంగుల కలుషితమైన ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకం తగ్గి పర్యావరణ మేలు జరుగుతుందని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల కొనుగోలు చేయటం కంటే మట్టి వినాయకుని ఇంట్లో తయారు చేయడం తక్కువ ఖర్చుతో కూడుకున్నదని వివరించారు. కార్యక్రమంలో స్కూల్స్ డి.జి .యం. చేతన్ మాథుర్, ప్రిన్సిపల్స్ టీ.ఎల్.యన్. శర్మ, నాగ ప్రవీణ, వైస్ ప్రిన్సిపల్ కృష్ణా రెడ్డి, డీన్స్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# యూరియా కొరతకు కారణం కేంద్ర బిజెపి ప్రభుత్వమే

### -సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

వైరా సూర్య మేజర్ న్యూస్...



తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతకు ప్రధాన కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం తాళ్ళపల్లి కృష్ణ అధ్యక్షతన వైరా పార్టీ కార్యాలయం బోడేపూడి భవనంలో జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అవసరమైన మేరకు యూరియా అందించకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే యూరియా సరఫరాను పెంచాలని, రైతులకు అవసరమైన మేరకు యూరియా రియా అందించాలి డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ అకాల వర్షాలకు దెబ్బతిన్న పెసర, పత్తి పంటల రైతులకు నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గ్రామంలో ప్రజలు విష జ్వారలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక వైద్యశాలలో డాక్టర్లు, సిబ్బంది, మందులు అందుబాటులో ఉంచాలని కోరా రు. ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ, గ్రామాన పర్యటించి సమస్యలపై పోరా టాలు కొనసాగిస్తామని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. వైరా మున్సిపాలిటీలో పెండింగులో ఉన్న పనులు పూర్తి చేయాలని, కారేపల్లి, ఏన్కూర్ మండ లాల్లో 50 పడకల ఆస్పత్రి నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై జరుగు పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నాయకులు సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరావు, దుగ్గి కృష్ణ, వైరా డివిజన్ కమిటీ సభ్యులు దొంతబోయిన నాగేశ్వరరావు, కె.నరేంద్ర, బాణాల శ్రీనివాసరావు, చేరుకుమల్లి కుటుంబరావు, తోట నాగేశ్వరావు, బాధవత్ శ్రీనివాసరావు, బోయిన పల్లి శ్రీనివాసరావు, వజ్జా రామారావు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, తూము సుధాకర్, మంగటి తిరుమలరావు పాల్గొన్నారు.

# నేడే వినాయక చవితి

### -మట్టి విగ్రహాలకు జై జై, - లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ

వైరా సూర్య మేజర్ న్యూస్...

నేడుపవిత్రమైన వినాయక చవితి పండుగ భాద్రపద మాసం శుద్ధ చవితి రోజున జరుపుకుంటారు భారతీయుల అతి ముఖ్యమైన పండుగలో ఇది ఒక పండుగ పార్వతీ పరమేశ్వర ల కుమారుడైన వినాయకుని పుట్టినరోజున వినాయకుని చవితి గా జరుపుకుంటారు స్వస్థ శ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వాస నామ సంవత్సర భద్రపద శుద్ధ చవితి బుధవారం మధ్యాహ్నం11.5 నిమిషాల నుండి చవితి ఉత్సవాలు ప్రారంభమవుతాయి హిందూ ధర్మ శాస్త్రాలు ప్రతిరోజు వేద శ్లోకాలు ప్రార్థనలు పూజలు జరుగుతాయి ప్రతిరోజు భక్తులకు తీర్థ ప్రసాదములు గోత్ర నామాలతో పూజలు నిర్వహిస్తారు 11 రోజులు అనంతరం చివరి రోజున ఊరేగింపులు విగ్రహ నిమజ్జన కార్యక్రమం జరుగుతాయి ఈ పండుగ హిందువులకు ఎంతో విశిష్టమైనది ఈ రోజున ప్రతి భక్తుడు తన ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజాదికాలు నిర్వహించి భగవంతుడి ఆశీర్వాదం పొందుతారు అయితే వినాయక విగ్రహం అనగానే ప్రస్తుతం మార్కెట్ లో లభించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాలను చాలామంది వాడుతుంటారు కానీ అలాంటి విగ్రహాలను పర్యావరణానికి హాని కలిగిస్తాయి అంతేకాకుండా ధర్మ గ్రంథాల్లో కూడా మట్టి గణపతులనే వాడాలని పేర్కొని ఉంది మట్టితో చేసిన గణపతి విగ్రహం ప్రయోజనాలు హిందూ మత గ్రంథ పురాణాలు కూడా ప్రస్తావించారు మట్టితో చేసిన వినాయకుడి విగ్రహం పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా ఇలా పూజించడం ద్వారా వినాయకుని పూజ బలం కూడా సిద్ధిస్తుందని పండితులు చెబుతున్నారు వైరా మండలాల్లో గ్రామాల్లో పర్యావరణ పై అవగాహన పెరగడంతో ఎక్కువమంది మట్టితో చేసిన గణనాథుల ప్రతిములను ప్రతిష్ఠించేందుకు సిద్ధమవుతున్నారు వైరాలో మట్టితో కూడిన గణపతులను స్వచ్ఛంద



సంస్థ అయిన వైరా లయన్స్ క్లబ్ వైరా గ్రేటివిజన్ క్లబ్ సభ్యులు ప్రతి సంవత్సరం ఉచితంగా మట్టి విగ్రహాలను భక్తులకు అందిస్తున్నారు కొన్ని సంవత్సరాలుగా విజయవంతంగా మట్టి విగ్రహాలను భక్తులకు రెండు క్లబ్బులు కూడా అందిస్తున్నాయని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఘాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉండ్రు శ్యాం బాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు ఎల్ సి ఐఎఫ్ కోఆర్డినేటర్ లు చింతలపూడి వెంకటేశ్వర్రావు తోటకూర శ్రీకాంత్ రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ లయన్స్ క్లబ్ మహిళ కోఆర్డినేటర్ శ్రీమతి మాదినేని సునీత క్లబ్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ నూకల శ్రీనివాసరావు జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు నూకల ప్రసాదరావు కోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాల పుల్లారావు మాట్లాడుతూ జల కాలుష్యం నివారించేందుకే మా వంతు బాధ్యతగా మట్టి విగ్రహాలను అందిస్తున్నామని భక్తుల నుండి ప్రతి సంవత్సరం విశేషమైన స్పందన వస్తుందని మట్టితో కూడిన విగ్రహాలను స్వచ్ఛందంగా వచ్చి భక్తులు తీసుకెళుతున్నారని మట్టి వినాయక విగ్రహాలతోనే గణపతులకు విశేష పూజలు చేస్తున్నారని వారు తెలిపారు మట్టి విగ్రహాలను వినాయక చవితి ముందు రోజు వినాయక చవితి రోజున భక్తులకు పంపిణీ చేస్తున్నామని వారు తెలిపారు అలాగే వైరాలోని వైష్ణవి మిల్క్ మండల ఆర్యవైశ్య కమిటీ సభ్యులు వీరితో పాటుగా అందిస్తున్నారు పర్యావరణ రహిత పునర్వి నియోగ సంచుల తో పాటుగా మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు అందిస్తున్నారు భక్తులు మట్టితో కూడిన వినాయకుని పూజించడంతో పర్యావరణాన్ని కాపాడవచ్చని వారు తెలిపారు

# లతీఫ్ ఆధ్వర్యంలోస్కూల్ బ్యాగులు,నోటు పుస్తకాలు అందజేత

వైరా సూర్య మేజర్ న్యూస్...



వైరా మండలం, పుణ్యపురం , ప్రాథమి కోన్నత పాఠశాల నందు మంగళవారం సిరిపురం కేజీ ,గ్రామ నివాసి సోషల్ వర్కర్, లతీఫ్ ఆధ్వర్యంలో ,40 మంది విద్యార్థులకు, స్కూల్ బ్యాగులు , నోటు పుస్తకాలు, ,పెన్ను లు, పంపిణీ చేసినారు ఈ కార్యక్రమానికి ,ముఖ్య అతిథిగా, వైరా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పుష్పాల, రామారావు. విద్యార్థులకు అందజేసినారు , విద్యార్థులను, ఉద్దేశించి మాట్లాడినారు ,లతీఫ్ సేవా కార్యక్రమాలను , వక్తలు , ప్రశంసించారు , అనంతరం ,బ్యాగులు ,నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ అనంతరం వైరా ఎస్సై , పుష్పాల రామారావు ,కి. శాలువాతో ఘనంగా , సన్మానించినారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , బి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు ఎస్ .శ్యా మల . షేక్ .నజీర్ , అమ్మ కమిటీ చైర్మన్ ఒకదాని నాగమణి ,, గ్రామ పంచాయితీ కార్యదర్శి నాగేశ్వరరావు , గ్రామ పెద్దలు ,మాజీ సర్పంచ్ , వి , కొండలరావు మొరంపూడి మోహన్ రావు .బట్టు .రామకృష్ణ, గాలం , వెంకటకృష్ణ, ఒట్టికూటి సైదులు , తదితరులు పాల్గొన్నారు .

# ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీ ఎన్నిక

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



భారత విద్యార్థి సమైక్య (ఎస్ఎఫ్ఐ) సత్తుపల్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో పెనుబల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎస్ఎఫ్ఐ పెనుబల్లి మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ విచ్చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా విద్యార్థుల కోసం పోరాటం చేసేది ఎస్ఎఫ్ఐ యని పెనుబల్లి మండల కేంద్రంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు, పోరాటాలు చేశామని విద్యార్థులకు గుర్తు చేసారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల నూతన అధ్యక్ష, కార్యదర్శి లుగా తెల్లూరి సందీప్, భూక్యా బాలాజీ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు, జిల్లా కమిటీ సభ్యులు వెంకట లక్ష్మి,మల్లూరి సత్య, నియోజకవర్గ నాయకులు పర్వీన్, ప్రవీణ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ సానుభూతిపరుడు బండి జనార్ధన్ మృతి

### – నివాళులర్పించిన పలు పార్టీల నాయకులు

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన సిపిఐ సానుభూతిపరుడు, స్వాతంత్ర సమరయోధుడు బండి జనార్దన్ (86) అనారోగ్యంతో మంగళవారం ఇంటి వద్ద మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుడు సిపిఐ సానుభూతిపరుడుగా ప్రజా ఉద్యమాల్లో పాల్గొనడంతో పాటు టేకులపల్లి ఆంధ్ర బ్యాంక్ సొసైటీ డైరెక్టర్గా మూడుసార్లు పనిచేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు ఎడ్లపల్లి శంకరయ్య, వెంపటి సురేందర్ ,ఉన్నం రంగారావు ,మండల పార్టీ కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, నాయకులు బండి వెంకటేశ్వర్లు, మట్టా నాగిరెడ్డి పెండ్లి నరసింహారెడ్డి, నర్రా మునేష్, కాంగ్రెస్ నాయకుడు గ్రామ మాజీ సర్పంచ్ బండి జగదీష్, స్థానికులు బండి విష్ణు , రాధాకృష్ణ, మృతుడి కుమారులు బండి వేణు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులువేద్దాం

-మట్టి విగ్రహాలతో చవితి ఉత్సావాలు జరుపుకుందాం
-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- మట్టి విగ్రహాలతో వినాయకచవితి పండుగ జరుపుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులువేద్దామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ పరిధిలోని పలు సెంటర్లలో ఏర్పాటు చేసిన మట్టి విగ్రహాల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కూనంనేని మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్ర హాలతోనే పండగ జరుపుకోవాలని, కెమికల్స్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్ర హాలను ఏర్పాటు చేసుకొని పూజలు నిర్వహించడం కారణంగా పర్యావరణ కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుం దని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, పలు స్వచ్ఛంద సంస్థల చొరవతో ప్రజల్లో అవగాహన పెరుగుతోందని, మరింత ప్రచారం కల్పించడం ద్వారా మట్టివిగ్రహాల ఏర్పాటును విస్తృతం చేయాలన్నారు. కాలుష్యం పెరగడంతో వాతారణంలో సమతుల్యత లోపించి ఉపద్రవాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు, కాలుష్య నివారణ ప్రతిఒక్కరి బాధ్యతని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మూడువేల మట్టివిగ్రహాలను పంపిణి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గ పరిధిలో గణేష్ మండపాలు వద్ద పారిశుధ్యపనులు చేపట్టాలని, విద్యుత్ సౌకర్యంకల్పి ంచాలను, ఎలాంటి అవాంఛనీయ సంఘట నలో చోటుచేసుకోకుండా పొలిసు శాఖా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలను శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, అధికారులు అహ్మద్, వీరభద్రా చారి, రంగ ప్రసాద్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు ఎస్ కె ఫహీమ్, గెద్దాడ నగేష్, కేశవరావు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, దుర్గ, సతీష్ బాబు, నర్సింహా, అజీజ్, నీడల సుధాకర్ పాల్గొన్నారు.

# లక్ష్మీ ప్రసన్న మృతి కేసులో నిందితుల అరెస్ట్

-పరారీలో దాసరి శ్రీను



అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)- అశ్వారావుపేట పట్టణంలో ఇటీవల జరిగిన మృతి కేసులో లక్ష్మీ ప్రసన్న అనే వివాహిత మహిళ అనుమానాస్పద మృతి కేసులో నిందితులను అశ్వారావుపేట పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. అశ్వారావుపేట కు చెందిన పూల లక్ష్మీ ప్రసన్న అనే మహిళ మూడు రోజుల క్రితం అనుమానస్పద స్థితిలో మరణించిన విషయం విధితమే. ఈ కేసు లో అశ్వారావుపేట పోలీసులు మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా, నేరస్థులు అయినటువంటి మృతురాల భర్త నరేష్, అతని అక్క భూలక్ష్మీ, తల్లి విజయలక్ష్మి లను అశ్వారావుపేట సి ఐ నాగరాజు అరెస్ట్ చేసి వారిని జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగింది. మరొక నిందితుడు దాసరి శ్రీనివాసరావు పరారీ లో ఉన్నాడు.నిందితుని కోసం స్పెషల్ టీం ఏర్పాటు చేసి గాలిస్తున్నామని అతన్ని త్వరలో అదుపులోనికి తీసుకొని దర్యాప్తు వేగవంతం చేస్తామని సిఐ పింగళి నాగరాజు రెడ్డి తెలిపారు.

# అతి వేగానికి "నిండు ప్రాణం బలి"

-ఆటోను ఢీ కొట్టిన బొగ్గు టిప్పర్
-చికిత్స పొందుతూ వ్యక్తి మృతి
-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు








చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- అతివేగముగా నడుపుతున్న బొగ్గు టిప్పర్ల ప్రమాదాల వలన..ఆ గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుచున్నారు.ఆ గ్రామ ప్రజలకు కంటిమీద కొనుక్కు లేకుండా చేస్తున్నాయి. అక్కడి ప్రజలు ఆ హైవే రోడ్డును దాటాలన్న,ప్రయాణం చేయాలన్న, ఎటు నుంచి ఏ ప్రమాదం ఈ బొగ్గు టిప్పర్ల రూపంలో వస్తుందోనని, ప్రాణాలు అరి చేతులు పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ ప్రయాణం సాగిస్తున్నారు. గతంలో ఆ గ్రామ ప్రజలు అనేకమార్లు... అతివేగంగా నడిపే ఈ బొగ్గు టిప్పర్లను హైవేపై ఆపి..రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమాలు చేపట్టిన సంఘటనలు లేకపోలేదు. అనేక సార్లు అధికారులకు విన్నవించుకున్న ఫలితం శూన్యం. అయినా తీరు మార్చుకోకుండా బొగ్గు టిప్పర్ డ్రైవర్లు అతివేదిక ంగా నడుపుతూ ప్రమాదాలు కొనసాగిస్తూనే ఉన్నారు.అలాంటిదే మరల నిన్న రాత్రి హైవేపై బొగ్గు టిప్పర్ అతి వేగంగా వచ్చి రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న ఆటోను ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ మృతి చెందాడు, అతివేగానికి ఒక నిండు ప్రాణం బలికొన్న సంఘటన చోటుచేసుకుంది. మంగళవారం ఇందుకు సంబంధించిన స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అంబేద్కర్ నగర్ పంచాయతీకి చెందిన మంగళగిరి శేషగిరిరావు(38) టి ఎస్ 04యూ ఈ 3459 నెంబర్ గల తన ఆటోను హైవే రోడ్డు పక్కన ఆపి ముందు భాగం అద్దం ను శుభ్రపరుస్తున్న క్రమంలో సత్తుపల్లి నుంచి కొత్తగూడెం హైవే రోడ్డుపై వస్తున్నటి ఎస్ 04యూ సి 3573 నెంబర్ గల బొగ్గు టిప్పర్ అతివేగంగా వచ్చి ఆగి ఉన్న ఆటోను ఢీ కొట్టడంతో ఆటో నుజ్జు నుజ్జు కావడంతో పాటు, ఆటో అద్దం తుడుస్తున్న డ్రైవర్ కు తీవ్ర గాయాల పాలు కావడంతో స్థానికులు పోలీసులకు పోలీసులకు సమాచారం ఇవ్వగా, వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆటో డ్రైవర్ ను స్థానికుల, బంధువుల సాయంతో కొత్తగూడెం ప్రభుత్వ దవాఖానకు తీసుకువెళ్లారు. డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తీసుకెళ్లమని తెలిపారు. బంధువులు ఖమ్మం ప్రభుత్వ దవాఖాన తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ ఆటో డ్రైవర్ మృతి చెందడం జరిగిందని తెలిపారు. కొత్తగూడెం ప్రభుత్వ దవకణలో పోస్టుమార్టం పూర్తి అయిన అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వైరాలోని ఘనంగా మదర్ థెరిస్సా 115వ జయంతి వేడుకలు



(వైరా టౌన్ సూర్య న్యూస్):- స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల ఐదో వార్డ్ నందు శారద నర్సింగ్ హోమ్ పక్కన మదర్ థెరిస్సా115 వ జయంతి వేడుకలు మోట పోతుల జోజి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి బొర్రా రాజశేఖర్,ఎస్ఐ పుష్పాల రామా రావు,మాజీ . మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్,మాజీ మున్సి పాలిటీ వైస్ చైర్మన్ . ముళ్లపాటి సీతారాములు, ఐక్యవేదిక అధ్యక్షులు పూర్ణ కంటి రామారావు,వణితి సైదులు,డాక్టర్ కాపా మురళీకృష్ణ,డాక్టర్ కోటయ్య,ఓర్సు శ్రీనివాసరావు, డాక్టర్ పూర్ణకంటి నాగేశ్వరావు, జగదీష్,పారుపల్లి,కృష్ణారావు, యామాల గోపాలరావు, ఆర్సియం చర్చి ఫాదర్ కొర్లపాటి జోజి,సిస్టర్ సుమ, బుచ్చిరామారావు,శైలజ సిస్టర్ దార్నాశేఖర్ లు హాజరైమదర్ థెరిస్సా గ్రహానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వృద్ధులకి దుప్పట్లు,చీరలు ముఖ్య అతిథి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# వైరా నూతన కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

:- ఐక్య వేదిక నాయకులు



వైరా టౌన్(సూర్య న్యూస్):- వైరా పురపాలక సంఘం నూతన కమిషనర్ యు. గురులింగం ను మంగళవారం స్థానిక ఐక్యవేదిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. వైరా మున్సిపాలిటీ పై పలు విషయాలు చర్చించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలోని ఓర్సుశీను, పూర్ణ కంటి రామారావు,ఎంఎం జోజి,డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 8 మంది మావోయిస్టుల లొంగుబాటు

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం క్రైమ్, సూర్య, (మేజర్ న్యూస్)- నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఎనిమిది మంది దళ సభ్యులు లొంగిపోయినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 81, 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం ద్వారా వీరు ప్రభుత్వ పునరావాస పథకాలు, సదుపాయాలు గురించి తెలుసుకుని, ఇకపై నక్సలిజాన్ని విడనాడి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించారని స్పష్టం చేశారు. లొంగిపోయిన వారిలో పీపీసీఎం, ఏసీఎం సభ్యుడు ఒకరు, పార్టీ సభ్యుడు ఒకరు, ఆరుగురు మిలీషియా సభ్యులు ఉన్నారని తెలిపారు. ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటివరకు 314 మంది మావోయిస్టు దళసభ్యులు లొంగి పోయారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. మారుమూల గిరిజన ప్రాం తాలకు రోడ్లు, పాఠశాలలు, వైద్యశా లలు, తాగునీరు, విద్యుత్ సదుపా యాలు కల్పించడమే కాకుండా, నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలు అందించడానికి ప్రత్యేక కృషి జరుగుతోందని తెలిపారు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అయిదుగురు, రాష్ట్రం మొత్తం మీద 81 మంది మావోయిస్టు సభ్యులు వివిధ రాష్ట్రాలలో పనిచేస్తున్నారని తెలిపారు. వారందరినీ పార్టీని విడిచి ప్రజల స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేశారు.లొంగుబాటు వారికి తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25,వేలు చొప్పున మొత్తం రూ.2 లక్షలు అందజేయగా, మిగిలిన వారికి ర్యాంకు ఆధారిత సాయం బ్యాంకు ఖాతాలలో జమ చేయనున్నట్లు ఎస్పీ స్పష్టం చేశారు.

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి శుభఫలితాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. మతసామరస్యాన్ని పెంపొందించే ఈ పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, వినాయక చవితి పర్వదినం పర్యావరణహిత పండుగ కావాలని, మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణ సంరక్షణలో భాగస్వాములు కావాలని నామ పిలుపునిచ్చారు. వినాయకుడి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సకల విజయాలు సాధించేందుకు గణనాయకుడి కృప లభించాలని నామ కోరుకున్నారు.

## గణేష్ మండపాలలో విద్యుద్ఘాతాలకు అస్కారం ఇవ్వవద్దు - ఏఈ కే.సుధాకర్‌రెడ్డి

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఆగష్టు 26)గణేష్ మండపాల వద్ద విద్యుద్ఘాతాలకు అస్కారం ఇవ్వవద్దని కారేపల్లి ట్రాన్స్‌కో ఏఈ కర్నాటి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కారేపల్లి క్రాస్‌రోడ్ లోని సబ్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ లైన్ల కింద,ట్రాన్స్ఫార్మర్ల దగ్గర మండపాల ఏర్పాటు చేయవద్దని కోరారు.మండపాల వైరింగ్ లైసెన్స్ పొందిన ఎలక్ట్రిషియన్‌తో చేయించుకోవాలని సూచించారు.వైరింగ్‌లో జాయింట్లు లేకుండా జాగ్రత్త పడాలన్నారు. కరెంట్ తీగలకు హుక్కింగ్ వేసి విద్యుత్ వాడకం ప్రమాదమని తెలిపారు.మండపాల వద్ద ఎర్తింగ్‌తో త్రీ పిన్ ప్లగ్‌లను ఉపయోగించాలన్నారు. సర్వీస్ వైర్‌ను స్తంభానికి బిగించిన తర్వాత, సంబంధిత ప్రాంత లైన్‌మెన్ కి తెలియజేయకుండా ఎటువంటి మార్పులు చేయవద్దన్నారు. ఇన్వర్టర్, జనరేటర్ వినియోగిస్తే రిటర్న్ కరెంట్ వెళ్లకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రమాదాలు లేని పండుగను జరుపుకుందాన్నారు.

## తెలుగు ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

**– పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు**

ఖమ్మం (సూర్య బ్యూరో):



విశ్వాసనామ సంవత్సరం బుధవారం తెలుగు ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో నేటి నుండి తొమ్మిది రోజుల పాటు గణపతి నవరాత్రులు పూజలు జరుపుకునే వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలందరికీ ఉదయం వాకింగ్ పూర్తి అయిన అనంతరం వినూత్నంగా పెవిలియన్ గ్రౌండ్ ఎదుట వినాయక ప్రతిమతో వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వేద పండితులు చెబుతున్న దాని ప్రకారం ఈ ఏడాది వినాయక చవితి పండుగ చాలా ప్రత్యేకమైనదని. ఈ ఏడాది ఆగస్టు 27 బుధవారం వినాయక చవితి పండుగ జరుపుకుంటారని తెలియజేశారు. వినాయక చవితి రోజు అత్యంత అరుదైన ఘట్టం కూడా ఉందని అది గణేష్ చతుర్థి పండుగ రోజే సర్వార్థ సిద్ధి యోగం, రవి యోగం, ప్రీతి యోగం, ఇంద్ర యోగం, బ్రహ్మయోగం ఇలా ఐదు అరుదైన, విశేషమైన యోగాలు ఏర్పడన్నాయన్నారు. ఈ యోగాల ప్రభావం వల్ల అందరికీ సకల శుభాలు కలగాలని వేడుకున్నారు. మనలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా సిరిసంపదలతో, శ్రేయస్సుతో కూడిన జీవితాన్ని గడపాలని కోరుకున్నారు. గణేష్ చతుర్థి రోజున మనస్ఫూర్తిగా పూజించడం ద్వారా లక్ష్యాలను చేరుకోవడానికి కృషి, సంకల్పం పెరుగుతుందని తెలిపారు. గణేశుడిని పూజించడం కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ అదృష్టంగా భావిస్తారని కొనియాడారు. వినాయకుడి ఏనుగు తల జ్ఞానానికి ప్రతీక. కాబట్టి గణపతిని భక్తితో పూజిస్తే జ్ఞానం లభిస్తుందని. మనం ఏదైనా పని చేసేటప్పుడు సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఉపయోగపడుతుందని.వినాయకుడిని విఘ్నహర్త అని కూడా పిలుస్తారని. గణనాథుడిని పూర్తి విశ్వాసంతో పూజించడం వల్ల సరైన మార్గంలో నడిచేలా మార్గనిర్దేశం చేస్తాడని. కష్టాలను, భయాలను, అడ్డంకులను అధిగమించే ధైర్యాన్ని, శక్తియుక్తులను కలుగజేస్తాడని ప్రజల ఆత్మవిశ్వాసమ న్నారు. గణనాథుడిని ఎవరైతే శ్రద్ధతో, అంకితభావంతో పూజిస్తారో వారి ఆత్మ శుద్ధి కలుగుతుందని బలంగా నమ్ముతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు మంద వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాస్, గంగారపు వీరభద్రం, పాటి శ్రీనివాస్, గోళ్ళ రాంబాబు, తాళ్ళూరి సత్యనారాయణ, నెల్లూరి అత్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికుని కుటుంబానికి ఆర్థికసాయం

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి ఆగష్టు 26)సింగరేణి గ్రామపంచాయతీ లో మృతి చెందిన మాజీ కార్మికుడు ఆదెర్ల వెంకటయ్య కుటుంబానికి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్ (టోనీ) ఆర్థిక సాయం అందించారు. మంగళవారం వెంకటయ్య కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆదేశాలతో వెంకటయ్య సంస్మరణ కార్యక్రమాన్ని ఆర్థికసాయం చేశారు. ఈకార్యక్రమంలో సోసైటీ డైరక్టర్ అడ్డగోడ ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్‌మనియార్, తాజుద్దీన్, మాదే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించిన ఎన్పిడిసిఎల్

**– సీఎండి వరుణ్ రెడ్డి.**

ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి 16 సర్కిళ్ల పరిధిలోని సూపెరింటెండింగ్ ఇంజనీర్లకు , బుధవారం నుండి ప్రారంభమయ్యే గణపతి నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో భాగంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా గణేష్ మండపాల వద్ద మండపాల నిర్వాహకులు తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, ఎన్పీడీసీఎల్ సిబ్బంది తీసుకోల్సిన భద్రత పరంగా సూచనలు ఈ క్రింది విధంగా సూచించారు .

**గణేష్ మండపాల నిర్వాహకులు మరియు ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లకు సూచనలు:**

1. విద్యుత్ లైన్ల కింద లేదా విద్యుత్ లైన్ల దగ్గర లేదా ట్రాన్స్ఫార్మర్ల దగ్గర మండపాల ఏర్పాటు చేయకూడదు.
2.మండపాల వద్ద నాణ్యత గల ELCB (ఎర్త్ లీకేజ్ సర్క్యూట్ బ్రేకర్) , అవసరమైన MCBలను అమర్చుకోవాలి.
3. మండపాల వైరింగ్ లైసెన్స్ పొందిన ఎలక్ట్రీషియన్‌తో చేయించుకోవాలి.
4. వైరింగ్‌లో జాయింట్లు లేకుండా ఉండేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలి.
5. రేటెడ్ కేబుల్ వైర్లు , ఇన్సులేషన్‌తో కనెక్ట్ చేయబడిన లోడ్ల ప్రకారం ఉపయోగించాలి.
6. తీగలకు హుక్కింగ్ లు వేయకూడదు .
7. విద్యుత్ వైర్లు ఇనుప పైపులను తాకకూడదు. అవసరమైతే, తాకే ప్రదేశాలలో సరైన ఇన్సులేషన్ ఉండేటట్లు వైరింగ్ ఉండాలి .
8. వైర్లను నేలపై తాకకుండా చూసుకోవాలి . తప్పనిసరి అయితే మాత్రమే జాయింట్‌లు లేకుండా వైర్లు వెళ్లేలా సరైన జాగ్రత్తలు తీసుకోవాలి.
9. సరైన ఎర్తింగ్‌తో త్రి పిన్ ప్లగ్‌లను ఉపయోగించండి.
10. మండపాల నిర్మాణం కోసం ఏదైనా ఇనుప పైపులను ఉపయోగిస్తే, విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌ను నివారించడానికి వాటిని ఇన్సులేటెడ్ మెటీరియల్‌తో కప్పాలి.
11. సర్వీస్ వైర్‌ను స్తంభానికి బిగించిన తర్వాత, సంబంధిత ప్రాంత లైన్‌మెన్ లేదా %JLM%కి తెలియజేయకుండా ఎటువంటి మార్పులు చేయకూడదు.
12. ఏదైనా ఇన్వర్టర్ లేదా జనరేటర్ ఉపయోగించినట్లయితే, రిటర్న్ కరెంట్ వెళ్లకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలి.
13. అన్ని ఇన్‌స్టాలేషన్‌లు సరిగ్గా, పరిపూర్ణంగా ఉండేలా చూసుకోండి.
14. తడి చేతులతో విద్యుత్ స్విచ్‌లు/స్విచ్ బోర్డులు లేదా ఏదైనా విద్యుత్ పరికరాలను తాకవద్దు.
15. పిల్లల భద్రత కోసం సరైన ఎత్తులో స్విచ్ బోర్డులను అమర్చండి.
16. ప్రతి గణేష్ మండపాల వద్ద భద్రతా జాగ్రత్తలు ఫ్లెక్సీలు / పోస్టర్‌లను ఏర్పాటు చేయండి.
17. మండపాల విద్యుత్ సరఫరా ఇచ్చే ముందు, వైరింగ్‌ను సంబంధిత ప్రాంత ఓ, ఎం సిబ్బంది తనిఖీ చేయాలి.
18. ప్రతి మండపాల ప్రవేశద్వారం వద్ద, అవసరమైన సహాయం కోసం ఎన్పీడీసీఎల్ టోల్‌ఫ్రీ నంబర్ 1912, సంబంధిత ఏఈ ఆపరేషన్ మరియు ఏరియా లైన్‌మెన్, జేఎల్ఎం ఫోన్ నంబర్‌లను ఉండాలి.

**ఎన్పీడీసీఎల్ సిబ్బందికి సూచనలు:**

1. విద్యుత్ లైన్ల కింద లేదా విద్యుత్ లైన్లు లేదా ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర మండపాల నిర్మాణాన్ని చేపట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలి
2. మండపాలకు విద్యుత్ సరఫరా ఇచ్చే ముందు, వైరింగ్‌ను సంబంధిత ఏరియా O&M సిబ్బంది తనిఖీ చేయాలి.
3. విగ్రహాల సమయంలో అన్ని విగ్రహాల ఎత్తులను రికార్డ్ చేయండి మరియు వీధుల వెంట/వీధుల్లో తగినంత ఖాళీలను ఉండేలా చూడాలి
4. అన్ని LT & 11KV లైన్లు పెట్రోలింగ్ చేపట్టాలి . ట్రాన్స్ఫార్మర్లను తనిఖీ చేయండి. లైన్లు మరియు DTR నిర్మాణాలలో ఏదైనా లోపాలు గుర్తించబడితే అవసరమైన చర్యలు తీసుకోండి.



5. ప్రజా రద్దీ ఉన్న ప్రాంతాలలో LT లైన్లలో స్పేసర్‌లను అమర్చాలి
6. అన్ని %DTR LT% ఫ్యూజ్ వైర్ల స్థానంలో TCఫ్యూజ్ వైర్‌ను అమర్చండి
7. నిమజ్జన ఊరేగింపు మార్గంలో గస్తీ నిర్వహించండి, విగ్రహాలను దాటడానికి నమోదు చేయబడిన ఎత్తుల ప్రకారం లైన్ క్లియరెన్స్ లేకపోతే విగ్రహ ట్రక్కుల కదలిక కోసం స్తంభాలు / టి రైజర్‌లను ఏర్పాటు చేయండి . 8. ఏదైనా విద్యుత్ భద్రతా ప్రమాణాల కొరకు క్లియరెన్స్ అవసరం ఉంటే నిరంతర విద్యుత్ సరఫరాను అందిస్తూనే ఆ పనిని చేపట్టాలి. గణేష్ మండపాల నిర్వాహకులకు తెలియజేస్తూ, గణేష్ నిమజ్జనానికి 3 రోజుల ముందు ఆ పనిని పూర్తి చేయాలి
9. గణేష్ నిమజ్జన మార్గంలోని ఇరుకైన వీధుల్లో, ట్రాన్స్ఫార్మర్ , స్తంభం ఎత్తు సురక్షిత దూరంలో ఉండేటట్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
10. O&M సిబ్బంది పరిధిలో ఉండే గణేష్ మండపాల బాధ్యతలను అప్పగించండి..
11. ప్రతి గణేష్ మండపాల వద్ద భద్రతా జాగ్రత్తల పోస్టర్‌లను అతికించండి.
12. భద్రతా జాగ్రత్తలపై అన్ని గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించండి.
13. ప్రతి మండపాల ప్రవేశద్వారం వద్ద, NPDCL టోల్‌ఫ్రీ నంబర్ 1912, సంబంధిత AE ఆపరేషన్ మరియు ఏరియా లైన్‌మెన్, జేఎల్ఎం ఫోన్ నంబర్‌లను వ్రాయండి. గణేష్ మండపాల వద్ద లేదా గణేష్ విగ్రహాల సమయంలో లేదా నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్ ప్రమాదాన్ని నివారించడానికి ప్రతి ఒకరు జాగ్రత్త వహించాలని కోరుతున్నామన్నారు. ఈ సమాచా రాన్ని అందించింది విద్యుత్ ఏఈ ప్రభాకర్.

# అక్రమంగా గ్రావెల్ తోలకాలు,ఎవరు ఏమి చేయరని హూకరిస్తున్న మట్టి మాఫియా

## -తెలంగాణ సంపద ఆంధ్రకి తరలింపు, ప్రభుత్వ ఆదాయానికి గండి.

## -కోట్ల రూపాయల అక్రమ సంపాదన,గ్రావెల్ టాక్టర్లను అడ్డుకున్న - సిపిఎం పార్టీ నాయకులు, ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి అడ్డుకుంటాం.



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-** ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి మాఫియా తమ ఇష్టానుసారంగా గ్రావెల్ తోలకాలు తోలుతున్నారని ముడుపుల మత్తులో అడ్డు అదుపు లేకుండా మమ్మల్ని ఎవరు ఏం చేయరని హూకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య డిమాండ్ చేశారు. ఎరుపాలెం మండల పరిధిలోని నరసింహపురం గ్రామ సమీపంలో గల గుట్టల నుండి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. సంబంధిత శాఖల ఉన్నత అధికారులు వచ్చి గ్రావెల్ తోలకాలకు అనుమతులు ఉన్నాయా? లేవా? అట్టి వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వివరణ ఇచ్చేదాకా వాహనాలను కదలనివ్వకుండా ధర్నా చేశారు. అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇక్కడ నుండి మట్టి తరలించకుండా చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వీరయ్య మాట్లాడుతూ ఎర్రుపాలెం మండలంలో పలు మట్టి గుట్టల నుండి గత రెండు నెలల నుండి పెద్ద ఎత్తున రేయి పగలు అనే తేడా లేకుండా గ్రావెల్ ని తరలిస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండి కొట్టి కొండలు కరిగిపోతున్నాయని ప్రకృతి సంపదను పిండుకుంటూ కోట్ల రూపాయలను దండుకుంటున్న మట్టి మాఫియా కు అధికారులు అండగా ఉంటున్నారని విమర్శించారు. తెలంగాణ సంపదను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలిస్తున్నా అధికారులలో ఎటువంటి చలనం లేదని ఉదాసీనత ప్రవర్తిస్తూ నిద్రపోతున్నారని అన్నారు. అనుమతులు లేని గ్రావెల్ వాహనాలు భారీ లోడుతో తహసిల్దార్ కార్యాలయం ముందు నుండి వెళ్తున్నా పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటాని ప్రజలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. 25 కోట్ల రూపాయలతో ఎర్రుపాలెం నుండి ఆంధ్ర సరిహద్దు వరకు నూతనంగా పోసిన రోడ్డు అక్రమ గ్రావెల్ భారీ లోడుతో వాహనాలు పగలు రేయి తిరుగుతుండంతో పగిలిపోయి నాశనమైపోతుందని అన్నారు. మండలం లో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తోలకాలపై ఖమ్మం జిల్లా కలెక్టర్ ను కలిసి ఇక్కడ పరిస్థితులను వివరించనున్నట్లు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా అడ్డు అదుపు లేకుండా గ్రావెల్ తోలకాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆయా గ్రామాల ప్రజలను సమకూర్చి ప్రతి గ్రావెల్ తోలకాల గుట్టలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గామాసు జోగయ్య, చిత్తారు కిషోర్, కూడెల్లి నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు దివ్వెల వీరాంజనేయులు, కోలా నాగేశ్వరరావు, ఎడ్ల సంగయ్య, కోట చిన్న వెంకయ్య, గండేపల్లి కోటేశ్వరరావు, చిత్తారు కృష్ణ, బట్ట కుమారి, కొత్తపల్లి మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బాధ తప్పేదెలా....?

## - జంట గ్రామాల పెద్దల సమావేశం





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** కోతుల బాధ తప్పేదెలా... కోతుల సమస్య పరిష్కారం కై జంట గ్రామాల పెద్దలు మంగళవారం సమావేశమయ్యారు. పెనుబల్లి, వియం బంజర్ జంట గ్రామాల రాజకీయ, ఉద్యోగ, మేధావులు, వ్యాపార, యువకులు, పెద్దలు కోతుల సమస్య పై సమావేశమై కోతుల నిర్మూలన చర్యలపై చర్చించారు. కోతుల గుంపు, కోతులు మందలతో, కోతుల స్వైర్య విహారం చేస్తూ జనావాసాలలో, పంట పొలాలలో, ఉద్యాన వనాలలో బీభత్సం సృష్టిస్తున్నాయి. కోతుల సమస్యను పరిష్కారానికి పెనుబల్లి, వియం బంజర్ జంట గ్రామాల పెద్దలు స్థానిక సప్తపది ఫంక్షన్ హాల్ లో సమావేశమై కోతుల నివారణ చర్యలకు అభిప్రాయాలను తెలిపి వాటిపై చర్చించారు. గతంలో కోతుల నివారణకు నిర్వహించిన ప్రణాళికను, అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఇతర గ్రామాల పెద్దలతో చర్చించి కోతులను బెదరను తపించే మార్గాలను అన్వేషించి మరోసారి సమావేశమై కమిటీవేసి అధికారులను సంప్రదించి ప్రణాళిక సిద్ధం చేయాలని సమావేశంలో తీర్మానించారు. సాహసితంగా అడవుల్లో పెరగాల్సిన కోతులు పాలకుల మూలంగా గ్రామాలలోకి ఆహారం కోసం జనవాసాలలో సంచరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని సమావేశంలో తమ అనుభవాలను వివరించారు. తమ తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జంట గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

# క్రీస్తునందు ఊటుకూరి నాగరత్నం వయస్సు(95)మృతి

## -మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన నాయకులు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో దేవుని పరిచర్య చేస్తున్న దైవ సేవకులు పాస్టర్ ఉటుకూరి జాన్ సుధాకర్ తల్లి నాగరత్నం దేవుని యందు మృతి చెందారు. ఆమెకు నలుగురు కుమారులు. ముదిగొండ మండల పరిధిలోని అమ్మపేట గ్రామంలో మంగళవారం సాయంత్రం ఆమె మృతి చెందారు. విషయం తెలుసుకొని వివిధ గ్రామాల నుండి పలువురు పాస్టర్లు, నాయకులు గ్రామ పెద్దలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బుధవారం ఉదయం స్వగృహంలో సమాధి కార్యక్రమం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలియజేశారు. బంధువులు స్నేహితులు రక్తసంబంధీకులు ప్రతి ఒక్కరూ అంతిమయాత్రలో పాల్గొనాలని కోరారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా సోదరులకు-సోదరీమణులకు వినాయక చవితి శుభాకాంక్షలు..



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్** భాద్రపద శుద్ధ చవితి నాడు మొదటి పండుగగా వినాయక చవితిని అందరి ఇండ్లల్లో చేసుకోవడం వలన విఘ్నాలు తొలిగి అందరు సుభిక్షముగా వుంటారని అందుకే ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా ఈ పండగను పల్లెల్లో పట్టణా లలో జరుపుకుంటారని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు మరియు మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు

# బాజుమల్లాయిగూడెం జీపీని తనిఖీ చేసిన ఏపీవో



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి ఆగష్టు 26) సింగరేణి మండలం బాజుమల్లాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్రప్రసాద్ మంగళవారం తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. పంచాయతీలో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. వర్షాలు కురుస్తున్నందున ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని కార్యదర్శి అనిల్‌కుమార్ ఆదేశించారు. బ్లీచింగ్ పౌడర్, సున్నం, అయిల్ బాల్స్, టిమోపాస్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలతో కలిసి డ్రైడేను పాటించేలా చూడాలన్నారు. నీరు నిలిచిన చోట అయిల్ బాల్స్ వేసి దోమలు వ్యాప్తి జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 27, ఆగస్టు, 2025

# వైద్య ఆరోగ్య శాఖలో పదవీ విరమణ పొంది న పెన్షనర్లకు ఘన సన్మానం





భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) – వైద్య ఆరోగ్య శాఖలో పదవీ విరమణ పొందిన పెన్షనర్లకు ఘన సన్మానం చేసారు. మంగళవారం బి, సుబ్బరాజు స్వగృహములో దాదాపు 100 మంది వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన వారు గెట్ టుగెదర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాదు, ఖమ్మం, చర్ల, వెంకటాపురం, చింతూరు, మధిర తదితర సుదూర ప్రాంతాల నుండి పదవీ విరమణ చేసిన ఉద్యోగులు పాల్గొన్నారు. డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు, డాక్టర్ జయరాజు, డాక్టర్ ఆర్ నారాయణ,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ క్రమంలో భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, భద్రాచలం పెన్షనర్ల అధ్యక్షులుజి. భూషనరావు, బి,రాజు,బన్సీలాల్, సర్వేశ్వరరావు, నాళం సత్యనారాయణ. టీ కోటేశ్వరరావు,అక్కయ్య, గురుమూర్తి తదితరులను పుష్పగుచ్చలంగా చేసి సన్మానించారు.ఈ నేపథ్యంలో అధ్యక్షులు బి.సుబ్బరాజు మాట్లాడుతూ రిటైర్ అయ్యి ఎక్కడెక్కడో స్థిరపడి వారు జీవనం సాగిస్తున్నందున వీరందరిని ఒక దగ్గరకు చేర్చి వారి జీవనస్థితిగతులు వారు వివిధ పదవులలో పని చేసిన నాటి రోజులను వారి స్నేహ బంధాలను గుర్తు చేసుకుంటూ ఉంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు, డాక్టర్ జయరాజు, డాక్టర్ ఆర్ నారాయణ,పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు. భద్రాచలం పెన్షనర్ల సంఘం అధ్యక్షులు జిభూషణరావు 75 సంవత్సరాలు దాటిన వారిని శాలువలతో మేమెంటోలు (జ్ఞాపికలు) పండ్లను వారికి ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్, బి రాజు, టీ కోటేశ్వరరావు, పి రాజు, గురుమూర్తి. జీవి. సర్వేశ్వరరావు, విస్సా నాగభూషణం, వి పీటర్, బాలా మణి, అనసూయ, వెంకట నరసమ్మ, సరోజినీ బాయమ్మ, రమా కుమారి, నాగమణి, ఎంఏ జానకమ్మ, రామరాజు, షరీఫ్, చంచల్రావు. ఎంఎన్ నేతాజీ, రోజా, కాంతమ్మ, మధిర నుండి కామేశ్వరరావు ,హుస్సేన్ , బిఆర్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# జియం కార్యాలయంలో మట్టి విగ్రహాల పంపిణీ



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– సింగరేణి ఇల్లందు ఏరియా జియం కార్యాలయ ఆవరణలో సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను ఎస్ఓటు జీఎం రామస్వామి అధ్యక్షతన మంగళవారం ఉచితంగా ఉద్యోగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలందరికి సకల శుభాలనిచ్చే విజయ విఘ్నేశ్వరుడికి మన పురాణాలు శాస్త్రాల ప్రకారం మట్టి విగ్రహాలనే వినాయక నవరాత్రి ఉత్సవాలలో పూజించాలన్నారు. అలాగే పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలని మట్టివినాయక విగ్రహాల పుజలతోనే పుణ్యఫలం లభిస్తుందని పండితులు పేర్కొంటున్నారని కావున ప్రతికుటుంబం మట్టివినాయక విగ్రహాలతో పూజచేయాలని తెలియచేసారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నందు పనిచేసే ఉద్యోగులందరికీ వినాయక విగ్రహాలను వినాయక చవితికి ప్రత్యేకంగా తెప్పించి కార్మిక వాడలలో పట్టణంలోని వివిధ స్థలాలలో పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు గిరిధర్రావు, ఏరియా ఇంజనీర్ నరసింహారాజు ఏరియా సేఫ్టీ జాకీర్ హుస్సేన్, డీజిఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డీజిఎం సివిల్ రవికుమార్, రామమూర్తి, యస్.దిలీప్ కుమార్, రామదాస్, శ్యాంప్రసాద్, అజయ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం మండల తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నేతలు



భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్) – ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ అన్నారు. మంగళవారం దుమ్ము గూడెం మండల తాసిల్దార్, మండల అభివృద్ధి అధికారికి ప్రజా సమస్యలపై బిజెపి పార్టీ శ్రేణులు మండల సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపాలని వినతి పత్రం అందజేశారు. ఇందిరమ్మ ఇండ్లు అనర్హులను తొలగించి అర్హులైన నిరుపేదలకు మంజూరు చేయాలని కోరారు.ఇందిరమ్మ ఇళ్ల పథకానికి నిధులు కేటాయించాలని, వర్షాకాలంలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర, గడుస్తున్నా యే ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆయన మండిపడ్డారు. రైతులకు యూరియా సకాలంలో సరఫరా చేయలేక విఫలమైన ప్రభుత్వం అనేపం కేంద్ర ప్రభుత్వంపై మోపడానికి ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 120 పథకాలతో అధికారం చేపట్టిందన్నారు.ప్రజల ప్రయాణానికి నరకయాతనంగా మారిన రహదారులను యుద్ధ ప్రతిపాదికన మరమ్మత్తులు చేపట్టి ప్రజా రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడి సొంతింటి కల నెరవేర్చలేకపోయిందని ఎన్నికల హామీల మేరకు మహిళలకు రూ 2500 లు ఇవ్వాలని, వికలాంగులకు ఇచ్చే పెన్షన్ రూ 6వేలకు పెంచాలనేని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బి.ఆర్.ఎస్ పార్టీలు రెండు దొందు దొందే అని కల్లబొల్లి వాగ్దానాలతో రాష్ట్ర ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు వెన్నతో పెట్టిన విద్య అన్నారు.. తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆశీర్వాదములతో బిజెపి అధికారం చేపట్టబోతుందని ధీమా వ్యక్తం చేశారు.బిజెపి పాలన గుర్తించిన ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో కూడ బిజెపి అధికారంలోకి రావాలని ప్రజలు ఇష్టపడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కంద్రపు త్రినాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుందనపు పవన్ కుమార్, మండల కార్యదర్శి దేగల సురేష్ బాబు, మండల ఉపాధ్యక్షుడు కోర్సా కామయ్య, మండల కార్యదర్శి పలికల రుక్మిణి, కుంజా బాలకృష్ణ, యువమోర్చా నాయకులు విగ్నేష్, పూనెం రాజారావు, శ్రీను, మైనార్టీ మోర్చా నాయకులు మహ్మద్, కోర్సా కామేష్, కొప్పుల కృష్ణారెడ్డి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం చేరుకున్న పిడిఎస్‌యు విద్యార్థి పోరుబాట యాత్ర

## తెలంగాణలో పాలకులు మారినా విద్య పట్ల చిత్తశుద్ధి లేదు

## శిధిలావస్థలో ఉన్న జూనియర్ కళాశాలకు మరమత్తులు చేపట్టాలి

## పిడియస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ






భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణలో ఎన్ని ప్రభుత్వాలు మారినా విద్య పట్ల రేవంత్ రెడ్డి సర్కార్‌కు చిత్తశుద్ధి లేదని, హై స్కూల్ స్థాయి నుండి యూనివర్సిటీల స్థాయి వరకు ప్రభుత్వ విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, భద్రాద్రి జిల్లా నాయకులు మునిగల శివప్రసాద్ అన్నారు. మంగళవారం భద్రాచలం చేరుకున్న పోరు బాట యాత్ర సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో విద్య అభివృద్ధికి 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశాడని, మూడుసార్లు ప్రవేశపెట్టిన బడ్జెట్లో 7 శాతానికి మించి బడ్జెట్ ను కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా, శిధిలావస్థలో ఉన్న పాఠశాల,కళాశాల భవనాలకు మరమ్మత్తులు చేపట్టకుండా, మరుగుదొడ్ల రక్షిత మంచినీటి సమస్య, విద్యార్థులకు కంప్యూటర్ విద్య లేమి, ప్రహరీ గోడల సమస్యలతో మరమ్మతులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యా వ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వవలసింది పోయి మరింత సంక్షోభంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టేస్తుందని మండిపడ్డారు. పిడియస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేత మునిగెలా శివ ప్రశాంత్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కొత్త మెనూ రూపొందించారు గాని దానికి సంబంధించిన మెనూ ప్రకారం కిరాణం అందించడంలో వైఫల్యం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల శిధిలావస్థలో ఉందని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ఆయన తెలిపారు. అదేవిధంగా భద్రాచలం కేంద్రంగా లా కాలేజ్ ని, ఇల్లందు కేంద్రంగా ప్రభుత్వ ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామ్ చరణ్,అబ్దుల్ గని, శ్రావణి, సంధ్య, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు మండల వ్యాప్తంగా పారిశుధ్య పనులు కుంటుపడ్డాయి

## కొమ్ముగూడెం గ్రామంలో పర్యటించిన సిపిఎం పార్టీ బృందం

## గ్రామాలు అస్తవ్యాస్తంగా తయారైయాయన్న కొండపల్లి శ్రీధర్



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండల వ్యాప్తంగా గ్రామాల్లో పారిశుధ్యం పనులు సకాలంలో జరగక గ్రామాలు అస్తవ్యస్తంగా తయారైయాయని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ బృందం కొమ్ముగూడెం గ్రామంలో పర్యటించారు. డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు.అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైయిందని, మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోందని తెలిపారు.డ్రైనేజ్ లో నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతున్నాయని, బ్లీచింగ్, శానిటేషన్ పనులు నిలిచిపోయాయని గ్రామస్తులు తెలుపుతున్నారని అన్నారు.రాత్రి వేళల్లో గ్రామంలోని వీధిలైట్లు వెలగడం లేదని తెలిపారు.మండల అధికారులు స్పందించి తక్షణమే డ్రైనేజీ వ్యవస్థను పునరుద్దరించాలని,వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో నెలకొన్న పారిశుధ్య పనులను చేపట్టి సమస్యను పరిష్కరించాలని, లేనియడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని కొండపల్లి శ్రీధర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్, పార్టీ శాఖ సభ్యులు శంకర్, రవి, మంగ్య, చిన్న మంగ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



అశ్వాపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మంగళవారం గుండాల పర్యటనకు విచ్చేసిన సందర్భంలో అనంతోగు గ్రామంలో అశ్వాపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ జిన్నెలగూడెం గ్రామానికి చెందిన వేమూరి రమేష్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసం శ్రీనాథ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు మోకాల శేఖర్, పార్టీ నాయకులు గొగ్గెల కాంత్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన కాంపెల్లి కనకేష్ పటేల్



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** పాల్వంచలోని కిన్నెరసాని రోడ్ లో గల ఆర్ఆర్ నేత్రాలయ కంటి హాస్పటల్ ఏర్పాటుచేసి 9 వసంతాలు పూర్తిచేసుకుని 10 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన వినాయక మట్టి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ ఆర్ఆర్ నేత్రాలయ కంటీ హాస్పటల్ పాల్వంచలో ఏర్పాటు చేసి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయిందని తెలిపారు. ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో చాలామంది పేదలకు ఉచిత కంటే ఆపరేషన్లు చేసిన డాక్టర్ అలుమోలు భగవాన్, డాక్టర్ వనపర్తి హరికృష్ణ, డాక్టర్ అశోక్ లకు పేద ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. హాస్పిటల్ లో ఈనెల 26 నుండి 28 వరకు ఉచిత కంటి పరీక్షా శిబిరం ఏర్పాటు చేశారని ఈ శిబిరం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎటువంటి డబ్బులు లేకుండా కంప్యూటర్ పై ఉచిత కంటి పరీక్షలు చేస్తారని ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. అలాగే ఆర్ఆర్ నేత్రాలయ వారు ప్రతి సంవత్సరం వినాయక చవితి పండుగకు మట్టి విగ్రహాలు తయారు చేయించి వాటిని తన చేతుల మీదుగా భక్తులకు అందజేయడం తనకు గొప్ప వరమని, భక్తులు ఎవరు కూడా ప్లాస్టాపారిస్ విషపూరిత రంగుల వినాయక విగ్రహాలు ప్రతిష్టించవద్దని స్వచ్ఛమైన మట్టితో తయారుచేసిన విగ్రహాలను పెట్టి పూజలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అల్లమోలు భగవాన్, డాక్టర్ వనపర్తి హరికృష్ణ, డాక్టర్ అశోక్, చింతా నాగరాజు, ఆకుల ఆనంద్, కేసరి రాజేష్, కొండపల్లి సతీష్, సిద్ధాని సూర్య, చింతమల్ల గ్లోరీ, బాహటం సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియూ శాశ్వత సభ్యత్వం... కుటుంబానికి భరోసా..

### సెప్టెంబర్ 1 మహా ధర్నా విజయవంతం చేయాలి.

### రావలసిన బెనిఫిట్స్ కు యూనియన్ భరోసా- జయశ్రీ.



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో పిఆర్ టియూ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు నరసయ్య అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో శాశ్వత సభ్యత్వాలు వాటి వల్ల కలిగే లాభాల గురించి క్షేత్రస్థాయిలో చర్చించుకోవడం జరిగినది. సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న మండల, జిల్లా నాయకులు అత్యధిక సభ్యత్వాలను నమోదు చేయగలగడం గర్వకారణమని జిల్లా కమిటీ పేర్కొంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధ్యాయులు మరణించినట్లయితే వారి కుటుంబాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం యూనియన్ అందించే విధంగా తీసుకున్నారు. ఇటీవల మరణించిన చంద్రశేఖర్ అశ్వరావుపేట మండలంలోని ఉన్నత పాఠశాల లో మాథ్స్ స్కూల్ అసిస్టెంట్ గాను, ఉత్తర కుమారి జడ్పీహెచ్ఎస్ పాల్వంచ మండలం, పాండురంగాపురం గెజిటెడ్ హెచ్ గాను పనిచేశారు. చంద్రశేఖర్ సతీమణి జయశ్రీకి , ఉత్తమ కుమారి భర్తకు చెరో లక్ష రూపాయల చెక్కులను అందజేశారు. ఈ ఆర్థిక సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ జయశ్రీ మాట్లాడుతూ మా సార్ లేకపోవటాన ఆర్థికంగా ఎంతో చితికిపోయామంటూ, ఇప్పటివరకు మాకు అందవలసిన బెనిఫిట్స్ కూడా అందలేదు, యూనియన్ ద్వారా అందిస్తారని ఆశిస్తున్నామన్నారు. తమ కుటుంబ సభ్యుల తరుపున టిఆర్టియు రాష్ట్రశాఖకు, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము. సిపిఎస్ రద్దు పై సెప్టెంబర్ 1న జరగబోయే మహా ధర్నాను విజయవంతం చేయాలని సభ్యులను కోరారు. ధర్నాకు సంబంధించి ప్రణాళిక మరియు కార్యాచరణ రాష్ట్ర కమిటీ తెలియజేశారు. భద్రాద్రి జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులను పాల్గొవాలని జిల్లా కమిటీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, అసోసియేట్ అధ్యక్షులు భాస్కరరావు, రవీందర్, కళావతి, జిల్లా కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర సభ్యులు, అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాస్పత్రి వైద్యులపై ఎమ్మెల్యే కూనంనేని ఆగ్రహం

### ఆస్పత్రి నిర్వహణ, వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



**కొత్తగూడెం ఆర్‌సి, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ప్రభుత్వాస్పత్రి వైద్యులపై ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆస్పత్రి ప్రాంగణానికి ఆకస్మికంగా చేరుకున్న ఆయన ఆస్పత్రి వరిసరాలు అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి ఆస్పత్రి నిర్వహణలోపంపై మండిపడ్డారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని పలు మార్లు హెచ్చరించానని, వరిసరాల పరిశుభ్రత కోసం ప్రత్యేక ఏర్పాటు చేసినప్పటికీ ఇలాంటి పద్దతుల్లో ఉండటం సరైంది కాదని అసహనం వ్యక్తం చేశారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, వద్దతి మార్చుకోవాలంటూ హెచ్చరించారు. సిబ్బంది వనితీరు, పద్దతుల వలన చెడ్డపేరు వస్తుందని, ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. చిన్న చిన్న కేసులను కూడా ఇతర ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నట్లు పలు ఫిర్యాదులు అందుతున్నాయని, జిల్లా ఆస్పత్రికి వచ్చే రోగులను వేరే ప్రదేశాలకు రిఫర్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని, ఇక్కడి సిబ్బంది రోగులకు వైద్యం అందించాలని, వైద్య సిబ్బంది, మందులు, వైద్యపరికరాల కొరత లేనప్పుడు ఎందుకు రిఫర్ చేస్తున్నారని నిలదీశారు. వైద్యవృత్తికి కట్టుబడి సేవాదృక్పదంతో పనిచేయాలని , మొక్కుబడి ఉద్యోగాలు చేస్తామంటే చర్యలు తప్పవన్నారు. ఇకనైనా వద్దతి మార్చుకొని పనిచేయాని, ఉద్యోగుల పనితీరు, ఆస్పత్రి నిర్వహణలో లోపాలు పునరావృతమైతే చర్యలకు సిఫారసు చేస్తానన్నారు. ఎమ్మెల్యే కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు ఎస్ కె ఫహీమ్, గెడ్డాడు నగేష్, కేశవరావు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, దుర్గ, సతీష్ బాబు, నర్సింహా, అజీజ్, నీడల సుధాకర్ తదితరులు ఉన్నారు.

# పేదల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ విమర్శ

### పేదలతో కలసి పాల్వంచలో డబుల్ బెడ్రూమ్స్ సందర్శన




**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** పట్టణంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తో పాటు జిల్లా పట్టణ నాయకత్వం సుడిగాలి పర్యటన చేశారు. సిపిఎం బృందం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిశీలి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలతో సిపిఎం నాయకులు ప్రజలతో మాట్లాడారు. అనంతరం ప్రదర్శనగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు వెళ్లి స్థితిగతులను అధ్యయనం చేశారు . ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల పోరాటం వల్ల గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్లు కట్టి ఇస్తానన్న ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లను మధ్యలోనే కట్టకుండా ఆపేసిన ప్రభుత్వం, నేటికి సుమారు ఐదు యేళ్ళు గడుస్తున్న ఒక్కటి కూడా పేదలకు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రభుత్వం మాత్రం జిల్లాకు మూడువేల ఇల్లులు మాత్రమే కేటాయించింది ఒక్క పాల్వంచ పరిధిలో ఉన్న ఇల్లు లేని వాళ్లు ?3,000 మంది పైచిలుకు ఉన్నారన్నారు. ఒకరు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అందుకే పేదలు బుద్ధి చెప్పారని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం గడుస్తున్నప్పటికీ నేటికీ డబల్ బెడ్రూంలో పునర్నిర్మాణం చేపట్టడానికి అవకాశాలు ఉన్నఅప్పటికీ ,పేదల కోసం కట్టించాల్సిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను శిథిలావస్థకు చేరడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన విమర్శించారు . అర్హులైన అందరికీ వెంటనే ఇళ్ల స్థలాలు లేని పేదలను పరిశీలించి అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలని సుదర్శన్ డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల కోసం సిపిఎం పార్టీ సర్వే చేసిన సమయంలో పాల్వంచలో డబల్ బెడ్రూంలో ఇంకా పూర్తి కాలేదున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందని ఆయన అన్నారు పాల్వంచ పట్టణంలో నెలకొని ఉన్న సమస్యలపై అధ్యయనం చేయడానికి సిపిఎం ప్రతినిధి బృందం అన్ని ప్రాంతాల్లో తిరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం లో నిర్లక్ష్య ధోరణితో ఉంటే గత ప్రభుత్వానికి కట్టిన గతి ఈ ప్రభుత్వాలు కూడా పడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లో విషయంలో నిర్లక్ష్యం వహించకుండా డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**మహిళలను వెంటాడి మరి ఆర్థికంగా ఇబ్బందులను గురి చేస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.**

–మైక్రో ఫైనాన్స్ వల్ల మహిళల ఇబ్బందులు గురవుతున్నారని వారానికి నెలకు కిస్తీలు కట్టే విధంగా మైక్రోఫైనాన్స్ టీలు వసూలు చేస్తూ పేద మహిళల పట్ల హార్దిక దోపిడీకి దిగుతున్నారని కుటుంబాల మధ్య ఘర్షణ సృష్టించి రోడ్డున పాలు చేస్తున్నారని సిపిఎం ప్రతినిధి బృందానికి మహిళలు సమస్యలు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఎవరైనా ఆర్థిక ఇబ్బందులకు వెంటాడి వేధిస్తున్నట్లు చేస్తే సిపిఎం నాయకత్వం దృష్టికి తీసుకురావాలని వెంటనే ఆ సంస్థల పట్ల కఠిన చర్యలు తీసుకునేలా ప్రయత్నం చేస్తామని మహిళలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య, అన్నవరపు సత్యనారాయణ, మందలపు జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్, పట్టణ కార్యదర్శి పొదిల తులసీరామ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యురాలు కే సత్య, పట్టణ కమిటీ సభ్యులు కాంతి, మాధవి, పార్టీ సభ్యులు సునీత, పద్మ, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మట్టి వినాయక విగ్రహాల పంపిణి



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినాయక చవితిని పురస్కరించుకొని మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణచందర్రావు మాట్లాడుతూ వినాయక ఉత్సవాలనేవి భారతదేశానికి స్వతంత్రానికి పూర్వము ఘనంగా నిర్వహించడం జరిగిందని అప్పటినుండి భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో వినాయక ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు వివరించడం జరిగింది. అదేవిధంగా వినాయకుని 21 పత్రుల తోటి పూజించడం వల్ల ఇండ్లలోని క్రిమి కీటకాలు నశిస్తాయని మరియు శ్వాసకోశ వ్యాధులు ఏమైనా ఉన్నట్లయితే నయమైతాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ సునీత డాక్టర్ బట్టు వెంకన్న డాక్టర్ వెంకట్ డాక్టర్ రజిని డాక్టర్ మధు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివ జ్యోతి, అరుణ, శ్రీలత, వెంకటరమణ, రేమ దిలావర్, సరస్వతి, కార్తీకు, సైదులు, శశికళ, తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ముందస్తుగా కొలువు దిరినా గణనాథుడు







**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాల ప్రాంగణంలో ముందస్తుగానే జ్ఞానానికి ప్రతీక విఘ్నహర్త అయినటువంటి గణనాథుడి పూజలో భాగంగా గ్రీన్ గణేశా నినాదంతో ప్రకృతి పరిరక్షణే పరమార్ధంగా విద్యార్థులు రూపొందించిన గణనాథుడి రూపాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా డైరెక్టర్ డా? గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ పర్యావరణ అనుకూలమైన గణనాథుడు విగ్రహాలు మట్టి, ఆవుపేడ, పచ్చికొబ్బరి చిప్పలు, కాగితము గుజ్జు వంటి సహజసిద్ధమైన, సులభంగా కరిగిపోయే పదార్థాలతో తయారు చేయబడతాయని తెలియజేశారు. మథర్ థెరిస్సా 115వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి దయామయి స్మృతికి ఘన నివాళులు అర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి త్రివేణి విద్యాసంస్థల డా? గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ మధ(రెరిస్సా సేవాగుణాన్ని అందరూ అలవర్చుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి. సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పథకాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు

### మాదిగ జేపీసీ జిల్లా కన్వీనర్ దూడపాక శివప్రసాద్



**కొత్తగూడెంఅర్బన్,సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణలో కాంగ్రెస్ పథకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మాదిగ జేపీసీ జిల్లా కన్వీనర్ దూడపాక శివప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రేవంత్‌రెడ్డి ఎలక్షన్‌లో ఇచ్చిన హామీలు అట్టర్ ఫ్లాఫ్ అవుతున్నాయని ఎద్దేవా చేశారు.యువతకు దగ్గర అవుదామని సీఎం రేవంత్‌రెడ్డి రాజీవ్ యువ వికాస్ అనే పేరుతో డ్రామా మొదలుపెట్టారని శివప్రసాద్ ఆరోపించారు.రాజీవ్ యువ వికాస్ పథకం వాయిదా వేయడమంటే ఈ ప్రభుత్వం సరిగా పనిచేయట్లేదని అర్థమని చెప్పారు. ఈ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి నడుపుతున్నారా లేక మంత్రులు, ఎమ్మెల్యేలు నడుపుతున్నారా అర్థం కాని పరిస్థితి ఉందని విమర్శించారు.రాజీవ్ యువ వికాస్ పథకంలో రిజిస్ట్రేషన్ కోసం యువత రూ.2000 ఖర్చు పెట్టుకుని నష్టపోయరని వివరించారు.గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ నాయకుల పేర్లను మాత్రమే తీసుకుంటున్నారని శివప్రసాద్ చెప్పుకొచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు చిన్నగా ఉండటంతో ప్రజలు వాటిని తిరస్కరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు .కాంగ్రెస్ నేతలకు దమ్ము, ధైర్యం ఉంటే ఇచ్చిన హామీలను అమలు చేయాలి కానీ ప్రజలను మోసం చేయకూడదని హితవు పలికారు. సీఎం రేవంత్‌రెడ్డికి పాలన చేయడం రాకుంటే తాము డైరెక్షన్ ఇస్తాం,అది కూడా కాదంటే ముఖ్యమంత్రినీ మార్చాలని దూడపాక శివప్రసాద్ సూచించారు. ఈనెల 30న మన జిల్లాకి రానున్న సీఎం రేవంత్ రెడ్డిని అడ్డుకుంటామని తెలిపారు.

# సింగరేణి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సింగరేణి కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ బి.సైదులుఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి ప్రధాన కార్యలయం ఎదురుగా దాదాపు 1000 మట్టి వినాయక ప్రతిమలను జిఎం (సిపిపి) ఏ.మనోహర్ ముఖ్య అతిధి గా హాజరై ఉచితముగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిఎం (సిపిపి) ఏ.మనోహర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, జల కాలుష్య నివారణకు ప్రతీ ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి సామాజిక భాధ్యతగా పాటించాలని కోరారు.సింగరేణి సంస్థ ప్రతీ ఏడాది సింగరేణి వ్యాప్తముగా అన్ని ఏరియాలలో మట్టి వినాయక ప్రతిమలను ఉచితముగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిఎం(ఎన్విరాన్మెంట్) బి.సైదులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణ లో ముందు వరుస లో ఉంటుందని దీనిలో భాగముగా జల కాలుష్య నివారణకు ప్రతీ ఏడాది వినాయక ప్రతిమలను ఉచితముగా పంపిణీ చేస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పర్యావరణ పరిరక్షణలో భాగం అవ్వాలని కోరారు

### సేవా ఆధ్వర్యంలో ఎండీ క్వార్టర్స్‌లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

సింగరేణి కార్పొరేట్ ఏరియా సింగరేణి సంస్థ వైఫ్స్ అసోషియేషన్ (సేవా) ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినం సంధర్భముగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మెయిన్ హాస్పిటల్ ఏరియా లోని ఎండీ క్వార్టర్స్‌లో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు దాదాపు 300 మట్టి వినాయక విగ్రహాలను మంగళవారం ఉచితముగా పంపిణీ చేశారు.

# స్వచ్ఛమిత్ర కార్మికులకు జీతాలు పెంచాలి

### భూక్యా రమేష్ డిమాండ్

### సిఐటియు ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా

### వినతి పత్రం అందజేత




**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** స్వచ్ఛమిత్ర కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు అమలు చేయాలని ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం వారి అకౌంట్లోనే వేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పాత కొత్తగూడెం పాఠశాల ఎంఈఓ కార్యాలయం ముందు స్వచ్ఛ మిత్ర కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సంబంధిత అధికారికి అందజేసారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ స్వచ్ఛమిత్ర కార్మికులకు ప్రస్తుతం వారికి ఇస్తున్న గౌరవేతనాన్ని వారు ఎకౌంట్లోనే జమ చేసే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వానికి సేవలందిస్తున్న ప్పటికీ ప్రభుత్వం గుర్తింపు లేదని వెంటనే వారిని గుర్తించి కనీస వేతన అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనం పెంచి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛమిత్ర కొత్తగూడెం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు. సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

# ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే సంబరాలు



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య ( మేజర్ న్యూస్) –** నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు నేషనల్ స్పోర్ట్స్ డే సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టరేట్ లో విధులు నిర్వహిస్తున్న అన్ని శాఖలకు చెందిన మహిళ అధికారులు, కింది స్థాయి సిబ్బంది సుమారు 50 మంది మహిళా ఉద్యోగులు చెస్, క్యారమ్స్, పోటీల్లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓపిడి విద్యాచందన, సిపిఏ సంజీవరావు, డివైఎస్ ఓ పరంధామ రెడ్డి, జిల్లా మహిళా వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత లెనినా, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ నరేష్, పిడి పూర్ణచంద్రరావు, చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గోపికృష్ణ, ఆర్చరీ కోచ్ కళ్యాణ్, రిఫిల్ షూటింగ్ కోచ్ అబ్దుల్ నబీ, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నాయకుల వ్యాఖ్యలను ఖండించిన మద్దిశెట్టి సత్య ప్రసాద్



**దమ్మపేట ,సూర్య (మేజర్ న్యూస్) –** బీజేపీ నాయకులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పై చేసిన వ్యాఖ్యలను దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం తిరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా అశ్వరావుపేట నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాల్లో దూసుకుని వెళ్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులైనటువంటి రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై బిజెపి, బిఆర్ఎస్ అనుచిత వాక్యాలు, నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అమలుపరుస్తున్న ఆరు గ్యారెంటీలను చూసి ఓర్వలేక గత పది సంవత్సరాల్లో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు కానీ మంజూరు చేయలేని గత ప్రభుత్వాలు, యూరియా సంక్షోభాన్ని తీసుకువచ్చి వ్యవసాయ రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో ఎంపీ మెంబర్ అఫ్ పార్లమెంట్ 8 స్థానాలలో గెలిచినటువంటి బిజెపి నాయకులు రైతులు గోస తీర్చలేక ఇప్పుడేదో రైతులపై సానుభూతి చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఆరోపణములు చేయడం విడ్డురంగా ఉందన్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కించపరిచినట్లుగా ప్రవర్తిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దమ్ము పేట మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మండల నాయకులు , మందలపల్లి గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ పిఓను మర్యాద పూర్వకంగా కలిసిన గ్రంధాలయ చైర్మన్



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)–** భద్రాచలం ఐటిడిఏ పిఓను జిల్లా గ్రంధాలయ చైర్మన్ పసువులేటి వీరబాబు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీరబాబు జిల్లాలోని గ్రంధాలయ తీరును చర్చించి దుమ్ముగూడెం మండలంలోనూతన గ్రంధాలయ స్థలం, భవన నిర్మాణంకు సహకరించాలని పిఓను కోరారు. దీనిపై స్పందించిన పిఓ స్థల సేకరణకు కృషి చేస్తామని, ఏజెన్సీ ప్రాంతాల్లో గల గ్రంధాలయలకు పుస్తకాలను సైతం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ గిరిజన యువత అభివృద్ధే లక్ష్యంగా గ్రంధాలయాలు పనిచేయాలని, ఇందుకు ఐటిడిఏ సైతం కలిసివస్తుందని తెలిపారు. గ్రంధాలయాల ద్వారా యువతలో చైతన్యాన్ని తీసుకురావచ్చని, గ్రంథాలయాలపై ఆధారపడి చదివిన అనేక మంది నేడు ఉన్నతస్థానాల్లో ఉన్నారని, గ్రంధాలయాలు ప్రత్యేక్ష దేవాలయాలతో సమానం అని,తెలంగాణ ఉద్యమానికి గ్రంధాలయాలు ఊతం ఇచ్చాయన్నారు. పుస్తక పఠనం ఎంతో గొప్పదని, పుస్తకాలను చదవడం ద్వారా మేధోశక్తి పెరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రంధాలయ అభివృద్ధికి ఐటిడిఏ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అనంతరం చైర్మన్ పిఓకు షాలువా కప్పి సత్కరించారు.